నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక
నిజం న్యూస్ ఛానల్లో వార్తలు చేయడానికి రిపోర్టర్లు కావలెను. 9848581888
News
Voice of Truth

**కుప్పకూలిన అమెరికా స్టాక్ మార్కెట్**

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి.తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు కుప్పకూలాయి.

సూర్యాపేట | ఆదివారం | 20-04-2025 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:49 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై ఉంది

- దివాజ్‌పుర్‌కు చెందిన భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య
- ఈ హత్య తమను ఎంతగానో కలిచివేసిందన్న భారత్
- బంగ్లాదేశ్‌లో హిందూ నేత హత్యపై తీవ్రంగా స్పందించిన భారత్



బంగ్లాదేశ్‌లో హిందూ నాయకుడు భబేష్ చంద్ర రాయ్ హత్యకు గురయ్యారు. దుండగులు ఆయనను కిడ్నాప్ చేసి, హత్య చేశారు. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య తమ దృష్టికి వచ్చిందని, ఇది తమను ఎంతగానో కలిచివేసిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందూ మైనార్టీలపై జరుగుతోన్న దాడుల్లో ఇది మరొక ఘటన అని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి దాడులకు పాల్పడినవారు ఎలాంటి శిక్ష లేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివక్ష లేకుండా మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. భబేష్ చంద్ర రాయ్ ఉత్తర బంగ్లాదేశ్‌లోని దివాజ్‌పుర్‌కు చెందిన హిందూ మైనార్టీ నేత. గురువారం సాయంత్రం ఆయనకు ఫోన్ కాల్ రాగా, తాను ఇంట్లోనే ఉన్నట్లు చెప్పారు. ఆ తర్వాత నలుగురు వ్యక్తులు ఇంటికి వచ్చి ఆయనను బలవంతంగా లాక్కెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా, నరబరి గ్రామంలో తీవ్ర గాయాలతో కనిపించారు. ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించనట్లు వైద్యులు ధృవీకరించారు.

## మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రమాదం తప్పింది. శనివారం నాడు భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సు కోసం నాగర్‌కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి, ఎంపీ మల్లు రవి, సంపత్‌కుమార్ హెలికాప్టర్‌లో వెళ్లారు. కలెక్టరేట్ ప్రాంగణంలో హెలికాప్టర్ ల్యాండింగ్ చేస్తున్న క్రమంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేయడంతో కింద ఉన్న గడ్డిపై పడి అగ్నిప్రమాదం సంభవించింది. పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. దీంతో మంత్రి పొంగులేటితో పాటు కాంగ్రెస్ నేతలకు ప్రమాదం తప్పింది. దాంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.







## ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు

- తెలంగాణ ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు
- తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ
- ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కంపెనీల ప్రతినిధులు ఈ ఒప్పందాలపై సంతకాలు
- జపాన్లో తెలుగు ప్రవాసులతో రేవంత్
- ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది.తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ ఒప్పందాలు ) కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కంపెనీల ప్రతినిధులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందాల ద్వారా, రాబోయే 1-2 సంవత్సరాల్లో జపాన్లోని వివిధ రంగాల్లో 500 ఉద్యోగ అవకాశాలు తెలంగాణ యువతకు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో ఆరోగ్య సంరక్షణ రంగంలో 200 ఇంజనీరింగ్ (ఆటోమోటివ్, మెకానికల్, ఐటీ) రంగంలో 100, ఆతిథ్య రంగంలో 100, నిర్మాణ రంగం (సివిల్, భవన నిర్మాణం, పరికరాల నిర్వహణ)లో 100 ఉద్యోగాలు ఉన్నాయి.నియామకాల్లో ప్రసిద్ధి చెందిన సంస్థ. అలాగే, రాజ్ గ్రూప్, జపాన్లోని ప్రముఖ నర్సింగ్ కేర్ సంస్థ సుకూయి కార్పొరేషన్తో కలిసి, సంరక్షకుల (కేర్ టేకర్స్) శిక్షణ, నియామకాలలో తో ఇప్పటికి సహకరిస్తోంది. తాజా ఒప్పందంతో ఈ భాగస్వామ్యం ఆరోగ్యేతర రంగాలకు కూడా విస్తరించనుంది. ఈ ఒప్పందాలు రాష్ట్ర ప్రభుత్వం యువతకు నైపుణ్య శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను అందించే లక్ష్యాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. తెలంగాణకు పరిశ్రమలు రావాలి. పెట్టుబడులు పెరగాలి. తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించడానికి ప్రవాసులు ఎవరికి చేతనైనంత వారు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. జపాన్ దేశ పర్యటనలో భాగంగా టోక్యో నగరంలో 'జపాన్ తెలుగు సమాఖ్య' ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

## 77 లక్షల విలువ గల 454 సెల్ ఫోన్లు అందజేత...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 19: -వివిధ కారణాల రీత్యా దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న 454 సెల్ ఫోన్లను కాకినాడ జిల్లా పోలీసులు రికవరీ చేసి తిరిగి వాటిని ఆ సెల్ఫోన్ బాధితులకు కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ అందజేశారు. 77 లక్షల 18 వేలకు పైగా విలువ గల 454 సెల్ ఫోన్లను కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశంలో ఆ సెల్ఫోన్ బాధితులకు శనివారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ప్రస్తుతం 9వ విడతగా 454 సెల్ ఫోన్లతో కలిపి మొత్తం 2551 సెల్ ఫోనలను రికవరీ చేసామని మరో నెలలో మరో 600 వరకు సెల్ ఫోన్ అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ఫోన్ల ఫిర్యాదు కోసం మోబి ట్రాక్ కాకినాడ పోలీస్ సేవలను ఉపయోగించుకోవడానికి 9490617852 అనే నెంబర్కు వాట్సాప్లో హాయ్ లేదా హలో అని మెసేజ్ పంపాలని అలా మెసేజ్ ఇచ్చిన తర్వాత వారికి లింకు వస్తుందని ఆ లింకు నందు పూర్తి వివరాలు నమోదు చేసి ఈ సేవలను ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన %జజు×=% వెబ్సైట్ %ష్ట్రజూం://ఓఓఓ .ఎవఱతీ.స్త్రశీఙ.ఱఅ%లో ఫిర్యాదు కొరకు నమోదు చేసుకోనే అవకాశం ఉందన్నారు. అలాగే సైబర్ మోసాల నుండి రక్షణ కోసం వీడియో కాల్స్, ఫోన్ కాల్స్కు స్పందించవద్దని సైబర్ నేరగాళ్ళ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సమీపంలో గల పోలీస్ స్టేషన్కు సంప్రదించాలన్నారు. విహారయాత్రలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఇంటికి తాళం వేసుకొని వెళ్లాలని ఆ తర్వాత సంబధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. తద్వారా దొంగతనాల అరికట్టేందుకు వీలు కలుగుతుందన్నారు. పోలీసులు సేవలను వినియోగించుకొని నేరాలకు, దొంగతనాలు అడ్డుకట్ట వేయటానికి ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎంజేవి భాస్కరరావు, ఏఆర్ శ్రీనివాసరావు, కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఎస్బి డిఎస్పి సిహెచ్ శ్రీరామ కోటేశ్వరరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ పి ఈశ్వరుడు, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ సన్యాసిరావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ టీ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మే 20న కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ మద్దతు

- కార్మికుల పట్ల కేంద్రం వైఖరి దుర్మార్గంగా ఉందని వ్యాఖ్య
- బీజేపీ మొదటి నుంచి కార్మిక వ్యతిరేక పార్టీ అని ఆరోపణ
- రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారన్న హరీశ్ రావు



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. నేడు సిద్దిపేటలో కార్మిక సంఘాలు నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, కార్మికుల పట్ల కేంద్రం ప్రభుత్వ వైఖరి దుర్మార్గంగా ఉందని విమర్శించారు. బీజేపీ మొదటి నుంచి కార్మిక వ్యతిరేక పార్టీ అని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కనీసం ఆసుపత్రుల్లో కూడా మందులు అందుబాటులో లేవని ఆయన ఆరోపించారు. ఈఎస్ఐ ఆసుపత్రి పరిస్థితి మరింత దారుణంగా ఉందని అన్నారు.

## బీజేపీని గెలిపించేందుకు కేటీఆర్ తాపత్రయపడుతున్నారు

- కవిత కోసం కేటీఆర్ బీజేపీకి ఊడిగం చేస్తున్నారని వ్యాఖ్య
- బీఆర్ఎస్ హయాంలో పాలకులు సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేశారని వ్యాఖ్య
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఢిల్లీ మద్యం కుంభకోణం నుంచి రక్షించడానికి బీజేపీకి బీఆర్ఎస్ ఊడిగం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు కేటీఆర్ తాపత్రయపడుతున్నారని విమర్శించారు. కవిత కోసం కేటీఆర్ బీజేపీకి కట్టుబానిసలా పనిచేస్తున్నారని అన్నారు.సంఖ్యాబలం లేని బీజేపీ... బీఆర్ఎస్ అండ చూసుకొని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని అన్నారు. పదేళ్లు దోచుకున్న బీఆర్ఎస్ దొంగల ముఠా, కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి సహకరిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ బలహీనతలను ఆసరా చేసుకున్న బీజేపీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని మండిపడ్డారు.

# డిండి ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో సామాజిక వేడుకలు

డిండి ఏప్రిల్ 19, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రములో నేడు అంగన్వాడి వన్ సెంటర్ లో సామాజిక వేడుకలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా శనివారం నాడు సామాజిక వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సూపర్వైజర్ రేణుక గారు ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఈరోజు శ్రీమంత కార్యక్రమం డిండి వన్ సెంటర్లో నిర్వహించడం చాలా సంతోషకర కార్యక్రమము జరిగింది. అందులో భాగంగా బుద్ధుడి సంరిన్ మరియు ప్రవీణ్ దంపతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడం అనంతరం వారితో మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తూ పోషిక ఆహారం ఏ విధంగా తీసుకోవాలో వివరించడం జరిగింది ఈ యొక్క డిండి మండల కేంద్రంలో ఇదే తరహాలో శ్రీమంత కార్యక్రమములు ఏర్పాటు చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బలుముల చంద్రకళ, సత్యవని అంగన్వాడి



టీచర్ ఆయా నాగమణి, గర్భిణీ బాలింతలు పుష్పలత మమత పల్లవి రిత్విక నాగమణి, అంజమ్మ మరియు అంగన్వాడి విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత

వలిగొండ ఏప్రిల్ 19 (నిజం చెబుతాం) మండల పరిధిలోని పైహిల్వాన్ పురం గ్రామానికి చెందిన గంగాధారి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కాగా శనివారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి శ్రీనివాస్ ను పరామర్శించి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయనకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల పరిధిలో పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందజేస్తున్న ఏజేఆర్ సేవల పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం

**- తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎరుకల ఫౌండేషన్ చైర్మెన్**
**- ఎరుకల వెంకటేష్ గౌడ్**

తుర్కపల్లి, ఏప్రిల్ 19(నిజం చెపుతాం) :మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన పల్లపు నర్సమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాగా మృతురాలి కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎరుకల కుమార స్వామి గౌడ్ ఫౌండేషన్ ఛైర్మెన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ శనివారం నాడు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఇందిరమ్మ కమిటీ



సభ్యులు దేవరుప్పల బాలయ్య,ధ్యానబోయిన బొందయ్య,మాజీ ఉప సర్పంచ్ ధ్యానబోయిన మల్లేశం,యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధ్యానబోయిన నవీన్, పోతరాజు నర్సింలు,పల్లపు నగేష్,పల్లపు స్వామి,పల్లపు కిష్టయ్య,రుక్మయ్య తదితరులు ఉన్నారు.

# రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత..

చౌటుప్పల్,ఏప్రిల్ 19(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ కార్యకర్త కర్నాటి మోహన్ కుటుంబానికి అండగా రాజీవ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ట్రస్ట్ సభ్యులు ఎంఏ ఖయ్యూం మరియు నల్ల నరసింహ చేతుల మీదుగా మృతుని సతీమణి కర్నాటి చంద్రకళ కు 40 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిరుపేద కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని,ఈ ఆర్థిక సహాయాన్ని పిల్లల విద్యాభ్యాసానికి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవస్థాన అధ్యక్షులు గోశిక నరసింహ, కాంగ్రెస్ నాయకులు గోశిక వినయ్ కుమార్,గోశిక రవి గుర్రం పాండురంగ, కడవేరి వెంకటేశం, గోశిక ప్రభాకర్, కర్ణాటి శ్రీశైలం,గోశిక



నరసింహ,మరియు కుటుంబ సభ్యులు కర్నాటి నర్సమ్మ, విష్ణు, గోషిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ ఖాజా సయ్యద్ షా యూసుఫోద్దిన్ దర్గా నూతన కమిటీ ఎన్నిక

డిండి ఏప్రిల్19, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలోని శ్రీ హజ్రత్ ఖాజా సయ్యద్ షా యూసుఫోద్దిన్ దర్గా నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బాబా షర్ఫుద్దీన్, కార్యదర్శిగా బల్మూరి వెంకటయ్య ను ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నికకు ముఖ్యఅతిథిగా దర్గా పీఠాధిపతులైన శ్రీ హజరత్ ఖాజా సయ్యద్ షా షర్ఫోద్దిన్ హాజరైనారు. దర్గా కమిటీ అధ్యక్షుడు బాబాషర్ఫుద్దీన్, ప్రధాన కార్యదర్శి బల్మూరి వెంకటయ్య తోపాటు ఆరుగురిని కార్యవర్గ సభ్యులకు దర్గా పీఠాధిపతి సయ్యద్ షార్ఫోద్దీన్ శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు



# వరంగల్ రజతోత్సవ సభకు భారీగా తరలిరండి



**-భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి**

వలిగొండ ఏప్రిల్ 19 (నిజం చెపుతాం)మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈనెల 27న ఎల్కతుర్తి వరంగల్ లో జరిగే 25వ రజతోత్సవ సభకు కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. భువనగిరి గుట్టలు కబ్జా చేశారని వచ్చిన ఆరోపణలలో నిజం లేదని, ఇప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది ఆ భూమి ఎవరిపై పట్టాలు ఉన్నాయో చెక్ చేసుకోవాలని సవాలు విసిరారు. గ్రామాలలో నాయకులు ఒకరికి ఒకరు కోఆర్డినేషన్ తో ఉండాలని సూచించారు. పది సంవత్సరాల నుండి కష్టపడి చేసిన అభివృద్ధి ఎలక్షన్ల సమయంలో ఒక్క నెలలోనే కుప్పకూలిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూపులు కావడం వలన పార్టీకే నష్టం వాటిల్లితుందని ఆయన అన్నారు. ఇకనుండి అయినా కలిసికట్టుగా పనిచేసి పార్టీకి కట్టుబడి ఉండాలని నాయకులను కోరారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం ముఖ్యమంత్రి కాలేదని ప్రజలను మభ్యపెట్టి ఆస్తులు పెంచుకోవడానికి అధికారంలోకి వచ్చారని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అభివృద్ధి పనుల కోసం కాకుండా ఎమ్మెల్యే పదవి ఫ్యాషన్ కోసమే వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అభివృద్ధి పనులపై శ్రద్ధ చూపించాలని సూచించారు. వరంగల్ సభకు భారీ ఎత్తున హాజరవ్వాలన్నారు. ఇకనుండి పార్టీకి కష్టపడి పనిచేయాలని పార్టీ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ సుర్కంటి వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి పల్సం రమేష్, మమతా రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు డేగల పాండు, మండల మహిళా అధ్యక్షురాలు మద్దెల మంజుల, కొమురెల్లి సంజీవరెడ్డి, అన్నమేరి శౌరి, ముద్దసాని కిరణ్ రెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, ఎడవల్లి శాంతి కుమార్, సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో హై కోర్టు జడ్జి సుజనా ఘన సన్మానం

ఆలేరు ఏప్రిల్ 19 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రైల్వే గేటు సమీపన గల కళాసికం శ్యామ్ గృహంలో మొదటిసారిగా ఆలేరు కు వచ్చిన సందర్భంగా గౌరవ హైకోర్టు జడ్జి కళాసికం సుజనా ను ఫ్రెండ్స్ క్లబ్ ఆలేర్ పక్షాన వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య,ఉపాధ్యక్షులు మొరిగాడి వెంకటేశ్వర్లు,కోశాధికారి బొమ్మల మల్లేశం,ప్రధాన కార్యదర్శి కళాసికం శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఎస్. విజయకుమార్,భాస్కర్,సీనియర్ ఫిజికల్ డైరెక్టర్,మాదాను జోసెఫ్,సీనియర్ ఫుట్బాల్ క్రీడాకారుడు శ్రీనివాస్,ఫ్రెండ్స్ క్లబ్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్,క్లబ్ సభ్యులు యాట సందీప్ మరియు సోదరి రోజా లు పాల్గొన్నారు.



# పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుదాం





**-యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు కాన్వకేషన్ ధ్రువీకరణ పత్రాల అందజేతలి**
**- చందన స్కూల్ ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి**

చౌటుప్పల్,ఏప్రిల్ 19(నిజం చెపుతాం):చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలోని చందన పాఠశాలలో శనివారం పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశము ఏర్పాటు చేసి యుకేజి పూర్తి చేసిన విద్యార్థులకు కాన్వకేషన్ ధృవీకరణ పత్రముల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి,ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రేపటి ఉత్తమ పౌరులుగా పిల్లలను తీర్చిదిద్దడం మన ముఖ్యమైన విధి అని పేర్కొన్నారు. పిల్లలను అత్యంత సహనంతో సమయం కేటాయించి చదివించాలన్నారు. కార్యక్రమంలో చందన స్కూల్ డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులను ఉపాధ్యాయులను విద్యార్థులు నిశితంగా పరిశీలించి వారి అడుగుజాడలలో నడవడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. ముఖ్యంగా వార్తాపత్రికల ను కొని చదివే అలవాటు తల్లిదండ్రులు నిత్యం పాటించాలని, మారుతున్న కాలానుగుణంగా వస్తున్న వైజ్ఞానిక మార్పులను తాము నేర్చుకొని తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం యూకేజీ పూర్తి చేసుకున్న 45 మంది విద్యార్థినీ విద్యార్థులకు కాన్వకేషన్ సర్టిఫికెట్లను కార్యక్రమ ముఖ్య అతిథి,ప్రిన్సిపాల్, మరియు డైరెక్టర్ ల చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత...

సంస్థాన్ నారాయణపురం,అల్లందేవి చెరువి,ఏప్రిల్19,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని అల్లందేవి చెరువు గ్రామానికి చెందిన ఏర్పుల రాములు మాతృమూర్తి ఏర్పుల ముత్తమ్మ, ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న ఏర్పుల రాములు మిత్రుడు అయినటువంటి నకిరేకల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత చెనగాని కృష్ణ గౌడ్,ఖర్చుల నిమిత్తం 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సుర్వి నరేష్ గౌడ్,సుర్వి సురేష్ గౌడ్,చిలువేరు గణేష్,జువ్వ గోని శ్రీకాంత్,మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి

చౌటుప్పల్,ఏప్రిల్ 19(నిజం చెపుతాం): పిఎసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి డి.నాగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని అరబెట్టుకోవాలని తెలిపారు. అకాల వర్షాలు వస్తున్నందున తమ ధాన్యరాశులపై టార్పలిన్లు కప్పుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రంలో లారీలు రావడానికి మట్టి పోయించవలసినదిగా సంఘ అధ్యక్షున్ని కోరగా వెంటనే స్పందించి మట్టిని పోయించవలసినది గా కార్యదర్శికి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి



వై. రమేష్,ఇంచార్జ్ అనిల్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# బండి మల్లయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి..

**- బీసీ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్**

రాజపేట,ఏప్రిల్ 19(నిజంచెపుతాం)పిడుగుపాటుతో 50 గొర్రెలు మృతి చెంది తీవ్ర విషాదంలో ఉన్న రేణికుంట గ్రామానికి చెందిన బండి మల్లయ్య కుటుంబాన్ని శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటువంటి సంఘటనలను ప్రకృతి వైపరీత్యాల కింద పరిగణించి సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వపరంగా తగిన సహకారం అందే వరకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. పరామర్శించిన వారిలో వివిధ సంఘాల నేతలు



పాల్గొన్నారు.

# రైతులను ఆదుకుంటాం...





**- అధైర్య పడొద్దు... అండగా ఉంటాం**
**- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**
**- పిడుగుపాటుతో మృతి చెందిన పశువులు, గొర్రెలు, మేకల పరిశీలన**

రాజపేట,ఏప్రిల్19(నిజం చెపుతాం)అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని అండగా ఉంటామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భరోసా ఇచ్చారు. అకాల వర్షం వల్ల రాజపేట మండలం రేణిగుంట,చల్లూరు గ్రామాల్లో పాడి పశువులు, గొర్రెలు, మేకలు చనిపోవడంతో విషయం తెలిసిన వెంటనే శనివారం సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను ఓదార్చారు. బాధిత రైతులకు బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఒక్కొక్కరికి రూ. 10 వేలు అందించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.అకాల వర్షం వల్ల రేణికుంటా చల్లురు గ్రామంలో పిడుగు పాటు కు గురై పాడి పశువులు,గొర్రెలు,మేకలు మృతి చెందడం బాధాకరమన్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే సంబంధించిన అధికారులతో మాట్లాడి చనిపోయిన వాటి వివరాలు, పంచనామ నిర్వహించి రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం అందించాలని తెలపడంజరిగిదన్నారు.అదేవిధంగా నష్టపోయిన వరి పంటలు,మామిడి తోటలకు నష్ట పరిహారం వచ్చేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడటం జరిగిందన్నారు.రాజపేట మండలం లో మల్లయి చెరువు కాలువ పనులకు, తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా తాగు సాగు నీరుకు ఇబ్బందులు ఉండవని చెప్పారు..ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. పండిన పంటను వెంటనే కొనుగోలు చేసి మూడు రోజుల్లనే రైతు ఖాతాలు డబ్బులు వచ్చే విధంగా ఈప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ ప్రజాప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బందులు పడవద్దన్నారు..రాజపేట మండలం బేగంపేట రేణిగుంట గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయం దృష్టికి రాగానే వెంటనే రెవిన్యూ, పోలీసు అధికారులను అప్రమత్తం చేశామని, ఎక్కడ కూడా అక్రమ ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తప్పవు అన్నారు. మన ఇసుకను మనం కాపాడుకోవాలని ఇంటి అవసరాలకు సంబంధించి ఉంటే రెవెన్యూ అధికారుల వద్ద అనుమతులు తీసుకొని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెంటయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పెంటయ్య గౌడ్, గొర్రెల కాపరుల సంఘం నా రాష్ట్ర నాయకులు అయోధ్య యాదవ్, నాయకులు కేదారి గౌడ్, మల్లయాదేశ్, ఇంజ నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సందర్శించిన చైర్మన్

**- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు**
**- ఉబ్బు వెంకటయ్య**



చౌటుప్పల్,ఏప్రిల్ 19(నిజం చెపుతాం):వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్, మార్కెట్ యార్డ్ ధాన్యం కొనుగోలు కేంద్రము నందు శుక్రవారం సాయంత్రం అకాల వర్షం వలన తడిసిన ధాన్యమును మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉబ్బు వెంకటయ్య శనివారం సందర్శించారు. పలువురు రైతులు ఆయనతో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి మేము ధాన్యాన్ని మార్కెట్ కి తీసుకువచ్చి, తేమశాతం17కు తగ్గకుండా ఎండలో ఆరబెట్టామని,ఇంతలోనే అకాల వర్షం వల్ల తమ పంట పూర్తిగా తడిసిందని మమ్ములను ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా చైర్మన్ రైతులతో మాట్లాడుతూ.. తడిసిన ధాన్యము వివరాలు సేకరించి,తడిసిన ధాన్యము కొనుగోలు చేసే విదంగా చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా రాగల మూడు రోజులు వర్షాలు వచ్చే సూచన ఉన్నందున,రైతులు తమ ధాన్యపు రాశులను టార్పలిన్లతో కప్పుకొని ధాన్యము తడవకుండా జాగ్రత్త పడవలిసిందిగా రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,చౌటుప్పల్ తహసిల్దార్ హరి కృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సభ్యులు పబ్బు శ్రీకాంత్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,చింతల సాయిలు,వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ వి,బి ఆర్ ఎస్ వై,పాదయాత్ర అభినందనీయం కేటీఆర్

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్19,(నిజం చెపుతాం):బి ఆర్ ఎస్ వి,బి ఆర్ ఎస్ వై, పాదయాత్ర అభినందనీయం అని బిఆర్ఎస్వై మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నల్పరాజు రమేష్ కేటీఆర్ ను కలిసిన సందర్భంలో మాజీమంత్రి కల్వకుంట్ల తారకరామారావు కొనియాడారు.కెసిఆర్ మీద,బిఆర్ఎస్ పార్టీ మీద ఉన్న మీ అభిమానానికి ధన్యవాదాలు,మండుటెండను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేయడం అభినందనీయం,భవిష్యత్ మనదే అంటూ భరోసా ఇచ్చి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



# స్వామివారిని దర్శించుకున్న గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి

యాదగిరిగుట్ట, ఏప్రిల్19(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని శనివారం గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ సందర్శించారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆలయ మర్యాదలు స్వాగతం పలికారు. ప్రధానలయంలో స్వయంభుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, ఈవో భాస్కరరావు స్వామివారి ఫోటో, ప్రసాదం అందజేశారు.



# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

**- లీడింగ్ ఫైర్ మాన్ ఆర్.అనిల్ కుమార్**

చౌటుప్పల్,ఏప్రిల్ 19(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరుగు అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థినిలు మరియు ఉపాధ్యాయులకు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాల సంభవించినప్పుడు నివారణ చర్యలు, తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు,ఈక్వేషన్ పద్ధతి ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించడం,అగ్ని నిరోధకాలైన కార్బండ ఆక్సైడ్,డిసిపి ఉపయోగించే విధానము,అలాగే విపత్తులు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ లీడింగ్ ఫైర్ మెన్ ఆర్.అనిల్ కుమార్,డి.నరేష్,టి.



ప్రసాద్,ఎం.నరేష్,వి.భగ్య నాయక్,కే.రాంబాబు, విద్యార్థినిలుమరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌతు లచ్చన్న 19వ వర్ధంతి

మచిలీపట్నం, ఏప్రిల్ 19, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న 19వ వర్ధంతిని బందరులో ఘనంగా నిర్వహించారు.స్థానిక బస్టాండ్ సెంటర్ లోని లచ్చన్న విగ్రహానికి రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ,తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బి.సి.నాయకులు కొనకళ్ళ బుల్లయ్య లు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వీరు మాట్లాడుతూ లచ్చన్న స్వాతంత్ర్య సమరయోధుడు గానే కాకుండా పేదల పక్ష పాతిగా కూడా ప్రసిద్ధి గాంచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఆయన జీవితాంతం పేదల కోసం పోరాటాలు చేశారని గుర్తు చేశారు.ముఖ్యంగా వెనుక బడిన తరగతుల వారి కోసం ఎప్పుడూ ఉద్యమాలు చేసిన నాయకుడు అని చెప్పారు.లచ్చన్న 19వ వర్ధంతిని ఇక్కడ జరుపుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో జెనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రాము , జనసేనా పార్టీ బందరు అసెంబ్లీ ఇన్చార్జి బండి రామకృష్ణ,తెలుగు దేశం పార్టీ బందరు అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా,మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్,టిడిపి కార్పొరేటర్లు సుధాకర్,అనిత,టిడిపి నాయకులు కాసాని బాగ్యారావు, గొపు సత్యనారాయణ,పి.వి.ఫణి కుమార్,గెద్దం రాజు,నీరజ,అజీమ్,తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ నారాయణపురం మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్**

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్19,(నిజం చెపుతాం):బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్ పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ప్రజలకు వాగ్దానాలు చేసి నేడు వాటిని తీర్చలేక ప్రజలను మభ్య పెడుతున్నటువంటి విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్లో జరిగే భారీ బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పెద్ద ఎత్తున సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.




# కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..





కాకినాడ, ఏప్రిల్ 19 (నిజం ప్రతినిధి):ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీ.త్రీనాథ్,కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కలెక్టరేట్ కార్యాలయం వివిధ విభాగాల్లో ఉపయోగించని, పాడైపోయిన ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులను సేకరించి గదులను శుభ్రం చేశారు. పర్యావరణానికి ఈ-వ్యర్థలతో పొంచి వున్న ప్రమాదం గుర్తించి వాటి బారి నుంచి తప్పించు కునేందుకు ఈ-వ్యర్థలను అన్నింటిని సేకరించే వారికి అప్పగించారు. ఈ సందర్భంగా సీపీవో పీ.త్రినాథ్ మాట్లాడుతూ ఉపయోగించని ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులు కార్యాలయాల్లో, నివాసముండే ప్రాంతాల్లో ఎక్కువ రోజులు ఉంచడం హానికరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఈ-వ్యర్థలపై ప్రతిఒక్కరికి అవగాహన పెంపొందించే లక్ష్యంతో సిబ్బంది అందరితో మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్మోహన్ రావు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, పౌరసరఫరాలు వికాస కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్లకు గౌరవ వేతనం అందజేసి ఇచ్చిన మాట నిలుపుకున్న చంద్రబాబు...

**- " శాసనసభ్యులు వనమాడి కొండబాబు "**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 19 :-పాస్టర్లకు గౌరవ వేతనం అమలు చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకున్నదని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పాస్టర్లకు గౌరవ వేతనం అందచేయడంతో శుక్రవారం కాకినాడ సిటీ ఫెలోషిప్ పాస్టర్ సభ్యులు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో పాస్టర్లకు గౌరు వేతనం అమలుచేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం జరుగుతుందని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు పాస్టర్లకు మే నుండి నవంబర్ వరకు 7 నెలలకు నెలకు 5,000 చొప్పున 35,000 వేల రూపాయల గౌరవ వేతనం పాస్టర్లు ఎకౌంటుకు జమ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు జాన్ రత్నం, కాసారపు సింహాద్రి, ఇస్సాక్, చింతా పిలుపు, వనమాడి సుందర్, తదితరులు పాల్గొన్నారు.



# 10 లీటర్ల నాటు సారా స్వాధీనం వ్యక్తి అరెస్టు...

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వెంకటకృష్ణరాయపురం నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 19 : కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వెంకట కృష్ణరాయపురం లో అంజంగి వీరభద్రరావు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతను వద్ద పది లీటర్ల నాటు సారాను కాకినాడ ఉత్తర ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరము అతనిని రిమాండ్కు పంపించారు. ఈ దాడుల్లో ఎక్సైస్ సీఐ కె రామమోహన్ రావు, ఎం వి వి బి కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు



# ఘనంగా జరిగిన సాయి సిద్దార్థ స్కూల్ 6 వ వార్షికోత్సవం

ఆదోని ఏప్రిల్ 19 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) మండల పరిధిలో ఉన్న సంతే కుడ్లూరు గ్రామంలో శనివారం సాయి సిద్దార్థ స్కూల్ 6వ పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదోని రూరల్ సి.ఐ నల్లప్ప మరియు ఆదోని రిటైర్డ్ %ూాబౌా% శ్రీ గోవిందప్ప పాల్గొన్నారు ఈ సందర్భంగా వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలైన ఎస్.కె వేణుగోపాల్ రెడ్డి, ఎల్ ఎల్ సి కాలువ వైస్ ప్రెసిడెంట్ అయిన ఎస్.కె విష్ణువర్ధన్ రెడ్డి, బడాయి వీరభద్రప్ప మరియు శ్రీ ఆరూడా సిద్ధ లింగేశ్వర స్వామి మఠాధిపతి అయిన డాక్టర్ నిర్మాణప్ప తాత కార్యక్రమంలో పాల్గొన్నారు. రూరల్ సీ.ఐ. నల్లప్ప మాట్లాడుతూ సెలవు రోజుల్లో తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని స్నేహితులతో దూర ప్రాంతాలకు పిల్లలను పంపకండి అని అలాగే పిల్లలను ఒంటరిగా కాలువ, చెరువు, బావి దగ్గరకు ఈతకు పంపకండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.పాఠశాల హేడ్మాస్టర్ ఈరన్న మరియు వారి తోటి ఉపాధ్యాయులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా జరిగిన సాయి సిద్ధార్థ స్కూల్ 6 వ వార్షికోత్సవం

ఆదోని ఏప్రిల్ 19 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) మండల పరిధిలో ఉన్న సంతే కుడ్లూరు గ్రామంలో శనివారం సాయి సిద్ధార్థ స్కూల్ 6వ పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదోని రూరల్ సి.ఐ నల్లప్ప మరియు ఆదోని రిటైర్డ్ %ఖూాఔ% శ్రీ గోవిందప్ప పాల్గొన్నారు ఈ సందర్భంగా వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలైన ఎస్.కె వేణుగోపాల్ రెడ్డి, ఎల్ ఎల్ సి కాలువ వైస్ ప్రెసిడెంట్ అయిన ఎస్.కె విష్ణువర్ధన్ రెడ్డి, బడాయి వీరభద్రప్ప మరియు శ్రీ ఆరూడా సిద్ధ లింగేశ్వర స్వామి మఠాధిపతి అయిన డాక్టర్ నిర్మాణప్ప తాత కార్యక్రమంలో పాల్గొన్నారు. రూరల్ సీ.ఐ. నల్లప్ప మాట్లాడుతూ సెలవు రోజుల్లో తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని స్నేహితులతో దూర ప్రాంతాలకు పిల్లలను పంపకండి అని అలాగే పిల్లలను ఒంటరిగా కాలువ, చెరువు, బావి దగ్గరకు ఈతకు పంపకండి అని సూచించారు. ఈ



కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.పాఠశాల హెడ్మాస్టర్ ఈరన్న మరియు వారి తోటి ఉ పాధ్యాయులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

# విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం





కాకినాడ, ఏప్రిల్ 19 (నిజం ప్రతినిధి): స్థానిక జగన్నాథపురం మల్లాడి సత్యలింగం నాయకర్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ లో భాగంగా శనివారం నాడు సైన్స్ ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరంలో 108 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రముఖ పాఠ్యపుస్తక రచయిత, సైన్స్ ప్రమోటర్ రాయపాటి శివ నాగేశ్వరరావు 28 సైన్స్ ప్రయోగాలు చేసి, వివరించి, విద్యార్థులతో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.ఎస్.ఎన్ చారిటీస్ కార్యనిర్వహణాధికారి, సహాయక కమీషనర్ మరియు కరస్పాండెంట్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం పై విద్యార్థులలో ఆసక్తి పెంపొందించేందుకు మరియు ప్రయోగాత్మక విజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు సైన్స్ ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు యువతలో పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ, సి.సి.ఆర్.టి రిసోర్స్ పర్సన్ కె.వి.ఎస్.ఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు జి.మేరి విజయకుమారి, వి.పద్మావతి, జి.శ్రీనివాస్, ఎం.వి.ఎస్ శివరామకృష్ణ, కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.ూ

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమ%శీ%లో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఏప్రిల్ 19తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతలు, చిన్నారులకు అక్షర అభ్యాసంలు జరిపి చిన్నారులకు పుస్తకాలు అందజేశారు.అనంతరం జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ%శీ%లో భాగంగా అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల ఎంపీపీ తేతల సుమ, బిక్కవోలు మండల ఎన్డీఏ నాయకులు, పందలపాక గ్రామ ఎన్డీఏ



నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు, మహిళలు, చిన్నారులు పాల్గోన్నారు.

# ఆదోని పట్టణంలో రన్ ఫర్ జీసస్...

## - పెద్ద ఎత్తున పాల్గొన్న క్రైస్తవులు

ఆదోని ఏప్రిల్ 19 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) క్రైస్తవ ఐక్య సంఘముల ఆధ్వర్యములో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం విక్టోరియాపేట నందు ఉన్న సి.యస్.ఐ. క్రైస్ట్ చర్చి నుండి మండిగిరి ఆర్.సి.యం చర్చి వరకు క్రైస్తవులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహక అధ్యక్షులు రెవరెండ్ జి ఆనంద్ రాజ్ కోలా విజయ రాజు లు మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాల నుండి రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి తరలివచ్చి క్రైస్తవులందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభువైన ఏసుక్రీస్తు కృప మీకు మీ కుటుంబాలకు నిరంతరం ఉండాలని ప్రార్థించారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఏసుప్రభు సమస్త మానవాళికి నేర్పించిన పాఠం ఒకరినొకరు క్షమాగుణము కలిగి కక్షలు వదిలి నిన్నువలె నీ. పొరుగువారిని ప్రేమించాలన్నదే దేవుని ఉదేశ్యం అని



ప్రేమానురాగములు ప్రతి ఒక్కరు కలిగి ఉండట కొరకు ఆయన మనకోసం కల్వారి శిల్వలో ప్రాణం పెట్టి అలాంటి ప్రేమను చూపిన దేవుడు మనుషుల్లో కూడా మానవత్వం కలిగి ఒకరినొకరు ప్రేమానుభావాలతో వర్ధిల్లాలని కోరారు

# కార్నర్ స్టోన్ పాస్టర్స్ ఫెలోషిప్ కొత్తగూడ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

కొత్తగూడ మండల రిపోర్టర్ ఏప్రిల్ 19(నిజం న్యూస్) కార్నర్ స్టోన్ పాస్టర్స్ ఫెలోషిప్ కొత్తగూడ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా మండల కేంద్రంలో జరిగింది.మండల కేంద్రంలో ఉన్న ఆయా సంఘాలలోనున్న దైవజనులు,విశ్వాసులు యవనస్తులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం అధ్యక్షులు డీకేన్ ఫాదర్ సిహెచ్ రవి, కమిటీ అధ్యక్షులు ఎస్ పీటర్,సెక్రెటరీ ఈ అహరోను,ట్రెజరర్ ఏ రూబెనముఖ్య సలహాదారులు జి సత్య సీల్ ఏ మోషే సీనియర్ దైవజనులు జి డేవిడ్ పాల్ బి రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# స్టేట్ టాపర్ శ్రావణికి అభినందన సత్కార కార్యక్రమం



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఏప్రిల్ 19 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లాప్రజా పరిషత్ హైస్కూల్ ప్లస్ నందు 2024-25 ఇంటర్మీడియట్ ద్వితీయసంవత్సరం సిఈసి గ్రూపు నందు 943 మార్కులతో రాష్ట్రంలో ఉన్న హై స్కూల్ ప్లస్ నందు స్టేట్ ఫస్ట్ సాధించి విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ చేతుల మీదుగా లాప్టాప్ మరియు బంగారు పథకాన్ని అందుకున్న శుభసందర్భంగా శ్రావణికి పాఠశాల అభివృద్ధి కమిటీ విద్యా కమిటీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు గ్రామ ప్రజా ప్రతినిధుల సారథ్యంలో స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతులమీదుగా అత్యంత వైభవంగా సత్కారకార్యక్రమాన్ని నిర్వహించారు అభివృద్ధి కమిటీ వారు శ్రావణి కి 25000 రూపాయల నగదును శాసనసభ్యుల చేతుల మీదుగా అందజేశారు ఎంపీసీ గ్రూప్ నందు నియోజకవర్గ ఫస్ట్ 926 మార్కులు సాధించిన పి దేవి ని సత్కరించి అభివృద్ధి కమిటీ వారు 10000 రూపాయలను శాసనసభ్యుల చేతుల మీదుగా అందజేశారు ఇంతటి విజయాన్ని సాధించడానికి శ్రమించిన పిజిటిలను శాసనసభ్యులు సత్కరించారు కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కానుకను శాసనసభ్యుల చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాల పేరు ప్రతిష్టలను రాష్ట్రస్థాయిలో ఇనుమడింప చేసిన శ్రీమతి శ్రావణి ని ఆమెను ప్రోత్సహించిన భర్త మణికంత ను విద్యను అందజేసిన ఉపాధ్యాయులను అభినందించారు శ్రావణి కి స్టేట్ ఫస్ట్ రావడం అనపర్తి నియోజకవర్గం గర్వించదగ్గ విషయం ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి వైస్ ప్రెసిడెంట్ రామారెడ్డి ఎంపీపీ తేతలి సుమ,అభివృద్ధి కమిటి అధ్యక్షులు కోణాల సత్తిరాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పంపన వీర సత్యనారాయణ, ఎంఈఓ,ఎంఆర్ఓ,ఎండిఓ,కూటమి ప్రభుత్వ నాయకులు అభివృద్ధి కమిటీ సభ్యులు పెద్దలు గ్రామస్తులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కామ్రేడ్ గౌస్ గారి ఆశయ సాధన కోసం పోరాడుతాం

## - మాదన్నపేటలో ఘనంగా నాలుగో వర్ధంతి
## - ఎం సి పి ఐ ( యు) వరంగల్ జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 19( నిజం న్యూస్ )ఎం సి పి ఐ (యు) అగ్రనేత , పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ మహమ్మద్ గౌస్ గారి ఆశయ సాధన కోసం పోరాడుతామని ఎం సి పి ఐ ( యు) వరంగల్ జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి అన్నారు .నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో కామ్రేడ్ గౌస్ గారి నాలుగో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు .తొలుత గౌస్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు .పీడిత తాడిత ప్రజల కోసం , సమ సమాజం ధ్యేయంగా , గౌస్ గారు దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం శక్తివంతం లేకుండా కృషి చేశారన్నారు .దేశంలోని వా మపక్ష శక్తులు , సామాజిక శక్తులు ,ఐక్యం కానిదే ఈ దేశం దోపిడి నుండి విముక్తి కాదని బలంగా కోరుకున్నాడని ,అందులో భాగంగానే బిఎల్ఎఫ్ ను బలోపేతం చేయడం కోసం తుది శ్వాస వరకు గౌస్ గారు కృషి



చేశారన్నారు .ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేశెట్టి సదానందం ,గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్ ,మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య ,గుర్రం రవి ఆకుల రాజేందర్ , కందికొండ సాంబయ్య , కేశెట్టి సూరయ్య ,కేశెట్టి శ్రీను ,వక్కల రాజమౌళి , వైనాల పద్మ తదితరులు పాల్గొన్నారు .

# ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలి

## - బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాల్నే వెంకన్న

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఏప్రిల్ 19( నిజం న్యూస్ )నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలు మేరకు చెన్నారావుపేట మండలం లోని పలు గ్రామాల్లో,(అమీనాబాద్,పత్తి నాయక్ తండ).బాపునగర్,కందిగడ్డ తండ,శంకరం తండ,లింగగిరి,తోపన గడ్డ తండ,సన్నాహాకలు నిర్వహించి వాల్ పోస్టర్లు ఆవిష్కరించి, సమావేశాలు నిర్వహించడం జరిగింది.ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలి అని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాల్నే వెంకన్న కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామ ప్రాంతాల్లో గులాబీ జెండాలు ఎగురవేద్దాం వరంగల్ సభకు కేసీఆర్ దిశ నిర్దేశం చేస్తారు.ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, మాటలతో కాలం ఎల్లదుస్తున్న కాంగ్రెస్ కు పతనం తప్పదు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ఒక్క కేసీఆర్ వలననే సాధ్యం.కేసీఆర్ తెలంగాణకు శ్రీ రామ రక్ష..ఒక వరంగల్ సభతో కాంగ్రెస్ ఖేల్ ఖతం.10 లక్షల మందితో వరంగల్ సభ.వరంగల్ సభకు లక్షలాది మంది రావాలని ప్రజలు వువ్విలూరుతున్నారు.27న తెలంగాణ రాష్ట్రం మొత్తం గులాబీమయం.ఆస్తులు అమ్మడం - అప్పులు తేవడం కాంగ్రెస్ ఎజెండా.6 గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలను మోసం



చేసిన కాంగ్రెస్ 420 వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది అన్నారు,ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్ గారు,మండల యూత్ ఇంచార్జి కంది కృష్ణ చైతన్య గారు.మండల నాయకులు అనుముల కుమారస్వామి, సొసైటీ చైర్మన్ మురహరి రవి,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్,భూక్య శ్రీను,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు పరకాల రాజన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు శ్రీనువాస్,మాలోతు ఈర్య, బాదావత్ ఈర్య,సొసైటీ డైరెక్టర్లు,గ్రామ కమిటీ నాయకులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్థ దేహానికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ నునవత్ రమేష్ నాయక్

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 19 నిజం చెబుతాం గూడూరు గ్రామపంచాయతీ పరిధి చంద్ర గుండె లో సంపంగి జంపయ్య ఆకస్మికంగా మరణించగా వారి పార్థ దేహానికి నివాళు లర్పించి దాన సంస్కారానికి ఆర్థిక సాయం అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారితోపాటు మండల సీనియర్ నాయకులు కోరే కుమారస్వామి కన్నబోయిన వెంకన్న మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కందికట్ల బిక్షపతి హెచ్ శివ మండల మల్లేష్ దోమ సతీష్ దారావత్ మంజ దారావతు రమేష్ గొడుగు మునేష్ బండారి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మా ఆకలి తీర్చండి మహా ప్రభో 1962 సిబ్బంది నెలల తరబడి జీతాలు రాక

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో చేసిన కష్టానికి ఒక్కరోజు కూలి డబ్బులు ఇవ్వకపోతేనే అల్లాడిపోయే కుటుంబాలు,అందులో అరకొర జీతాలు ఆర్థిక స్తోమత లేని మధ్య తరగతి కుటుంబాలు ములుగు జిల్లాలో మూగ జీవాలకు వైద్యం అందిస్తున్న పశు సంచార వాహన సిబ్బంది పరిస్థితి చెప్పలేనిది,తీరనిదిమాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యులు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. గ సంచార పశు వైద్యురాలు డాక్టర్ అనూష మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్నవైద్యులు ,సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేకబడ్జెట్కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల




కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు.లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని అన్నారు. పారవేట్ ధనుంజయ్ మాట్లాడుతూ సకాలంలో జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు. వీరితోపాటు కెప్టెన్ రవితేజ, హెల్పర్ శ్యామ్ లు పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

**- పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువుల సందేశం.**
**- 47 సంవత్సరాల తర్వాత ఘనంగా మానుకోట పూర్వ విద్యార్థుల సమ్మేళనం.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19,( నిజం న్యూస్)సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని మానుకోట ప్రభుత్వ హై స్కూల్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ నరహరి పూర్వ విద్యార్థులకు ఉద్బోధించారు. శనివారం స్థానిక వర్తక సంఘం భవనంలో 1980బి 83 సంవత్సరం ప్రభుత్వ బాలుర హై స్కూల్, ఇంటర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానం చేసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అవగాహనను కూడా పెంపొందించడం కోసం ఆనాటి టీచర్లు ప్రయత్నం చేశారని అన్నారు. మారుతున్న ఈ పరిస్థితుల్లో విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఆనాడు మీకు మేము పాఠాలు చెప్పాము కానీ ఈరోజు మీరే అందరికీ విషయాలు అందించేవారుగా అన్ని రంగాల్లో పెద్ద స్థాయిలో ఎదిగారని వారిని అభినందించారు. తాము పాఠాలు బోధించిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగితే ఉపాధ్యాయులకు ఎంతో ఆనందంగా ఉంటుందని అన్నారు, మీరు రాబోయే తరాలకు విద్యను అందించడం కోసం పేద, మధ్యతరగతి విద్యార్థులకు సహాయం చేసి వారిని కూడా ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి సహాయం అందజేయాలని కోరారు. విద్య ద్వారానే అభివృద్ధి ఉంటదని విద్యాభివృద్ధి పట్ల ప్రత్యేకమైన కృషిని పెంచాలని



సూచించారు.ఇలాంటి సమ్మేళనాల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యత భావం పెంపొందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సుంకరి శంకరయ్య, మల్లికార్జున్, చిరంజీవి, గఫార్, నరసింహారావు, రంగారెడ్డి, భాస్కరాచారి, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పోలీస్ డిపార్ట్మెంట్, టీచర్స్ ఉద్యోగస్తులు రాజకీయ ప్రముఖులు సుంకరి శ్రీనివాస్, శ్రీ రామోజు రమేష, గుడి బోయిన గోపీనాథ్ , డోలి సత్యనారాయణ,ఆకుల రాజు,గిరిజ, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, పిడుగు నాగరాజు, సుంకరి సుధాకర్, సమ్మెట సత్యనారాయణ, కేదాసు వాసుదేవ్ , నాగేశ్వరరావు వెంకట్రాజం, గడ్డం జగన్మోహన్, తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా శరీర దానం ప్రాధాన్యత గురించి శరీర దాన అసోసియేషన్ బాధ్యులు పరకాల రవీందర్, ప్రగల్లపాటి రాజకుమార్ వెల్లడించడంతో ఈ సమ్మేళనం లో పాల్గొన్న పిడుగు నాగరాజు, బిక్షపతి తో పాటు మరికొందరు తమ మరణానంతరం తమ శరీరాలను దానం చేస్తావని అంగీకరిస్తూ పత్రాలపై సంతకాలు చేశారు.

# రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**- పండిన ప్రతి గింజ కొనుగోలు చేస్తాం**
**- కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్**

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 19 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్ మాట్లాడుతూ సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటనుఅమ్మాలని సూచించారు.ఈకార్యక్రమంలో





సహకార సంస్థ డిఆర్డిఏ మేనేజర్ చక్రు తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు డీలర్ సుందర్ నాయక్ మాజీ సర్పంచ్ శంకర్ రాజు మండల యూత్ ఉపాధ్యక్షుడు సనుప సుదర్శన్ గాదె రవీందర్ రెడ్డి గాదె సత్తిరెడ్డి పబ్బోజురాజు అర్రెం బాబురావు ఈసం హరీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆరిన ధాన్యానికి వెంటనే తూకాలు పూర్తి చేయాలి

తొర్రూరు ఏప్రిల్ 19(నిజం చెప్పుతాం) తొర్రూరు మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వరి ధాన్యాన్ని వెంటనే తూకాలు ప్రారంభించాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నేడు డివిజన్ కేంద్రంలోని తొర్రూరులోని వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యాన్ని గత 15 రోజులుగా ఆరబెట్టుకున్న రైతులు తూకాలు జరగటం లేదని ఆవేదనతో ఉన్నారని అన్నారు. అకాల వర్షాలతో ఆరిన వరి ధాన్యం ఎప్పుడు తడుస్తుందోనని ఆవేదనతో ఉన్న రైతాంగపు ధాన్యం యుద్ధ ప్రాతిపదికగా తూకాలు చేయాలని ఆయన కోరారు. ఒకవైపు ప్రకృతి విలయతాండవ%శీ% చేస్తూ భారీ వర్షాలు వడగలుపులతో వరి మొక్కజొన్న మిర్చి పత్తి మామిడి కూరగాయల తోటలను అపార నష్టం కలిగిస్తుందని అన్నారు. అలా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రవి డిమాండ్ చేశారు. వ్యవసాయ . ప్రస్తుతం జిల్లాలో 173 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రభుత్వం చెబుతుందని ధాన్యం వచ్చిన కొనుగోలు కేంద్రాలలో తూకాలు ఎందుకు చేయటం లేదని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్న రైతులకు నీడ,మంచినీరు,కరెంటు సౌకర్యం బార్దాన్ అందుబాటులో ఉంచాలని అన్నారు.తొర్రూరు వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అక్కడ ఆరబోసిన ధాన్యాన్ని వెంటనే తూకాలు జరిపి ఆ రైతుల ఆవేదనను




తగ్గించాలని రవి డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ తొర్రూరు వ్యవసాయ మార్కెట్ లో పంటల కొలుగోళ్ళు జరుపటానికి పాలకమండలి,అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు చిర్ర సూరి,టి యు సి ఐ జిల్లా నాయకులు శ్రీరాం పుల్లయ్య రామూర్తి,శాంత విజయ,మనజుల సరోజ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లీడ్ లైబ్రరీలో ఘనంగా పాఖాల కవుల ఆత్మీయ సమ్మేళనం





**- అన్ని సరిహద్దులను చెరిపేసేవాడే కవి - ప్రముఖ కవి అన్వర్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 19(నిజం న్యూస్)నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయంలో ప్రముఖ కవి, గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్ శోభారాణి దంపతులు నిర్వహించిన పాఖాల కవుల ఆత్మీయ సమ్మేళనానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి పలువురు కవులు హాజరై వారి కవిత్వాన్ని వినిపించారు. క్రమం తప్పకుండా నిర్వహించబడే ఈ కార్యక్రమంలో కవులు కవితా పఠనం చేయడం, కొత్త పుస్తకాలను పరిచయం చేయడం, సామాజిక అంశాలపై చర్చించడంతో పాటు సీనియర్ కవులు సూచనలు అందిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవి అన్వర్ పాల్గొన్నారు. కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి కాసుల రవికుమార్,బండారి రాజ్ కుమార్, పుచ్చ కుమారస్వామి,చిట్ల ప్రేమ్ కుమార్,రాపాక శ్రీనివాస్, కొయ్యేడి శ్రీనివాస్, గన్నారపు సదానందం, బానోతు నర్సింహ, కార్తీక రాజు, సిద్ధ కుమార్, కళ్యాణి కుంజ, బండారి దిలీప్ లు వారి కవిత్వాన్ని చదివి వినిపించారు. ఒక కవి తమ కవితను వినిపించగానే,ఇందులో పాల్గొన్న ప్రతి కవీ తమతమ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను అందించడం జరిగింది.వరంగల్ అన్వర్ గారు, కాసుల రవికుమార్, బండారి రాజ్ కుమార్ లు ఈ సమావేశాన్ని సమీక్షించి, విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా కవి అన్వర్ మాట్లాడుతూ అన్ని సరిహద్దులను చెరిపేసేవాడే కవి అని అన్నారు. పాఖాల కవుల ప్రయత్నం చరిత్రలో నిలిచిపోతుందని, మరింత పదునైన కవిత్వంతో ముందుకు రావాలని ఆయన అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే ల అడుగుజాడల్లో నడుస్తున్న కాసుల దంపతులను కవులు, రచయితలు అభినందించారు.

**కవితలు చదివిన వారు:**

**కొయ్యడి శ్రీనివాస్ గారు "ఆల్లు మబ్బుల్లల్ల మెరిసే చందమామలే"**
**బండారి దిలీప్– "నేను నా నీడ"**
**చిట్ల ప్రేమ్ కుమార్ –"పచ్చబొట్టు"**
**గన్నారపు సదానందం –"మేలుకో యువత"**
**బానోతు నరసింహ– "బాపు"**
**గుంజ కళ్యాణి – "లచ్చుంబాయి"**
**కుచ్చ కుమారస్వామి – "కొన్ని కలలు"**
**రాపాక శ్రీనివాస్ –"ముందు వెనక సీటు నాదైతేనే"**
**కాసుల రవికుమార్ – "హిపోక్రసీ"**
**బండారి రాజ్ కుమార్ – "వెయిటింగ్" మొదలైన కవితలు చదివారు.**

# పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించిన పాస్టర్స్...

ఏప్రిల్ 19 టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్ ) మహబూబాబాద్ పట్టణంలోని శనివారం ఆర్టీసీ బస్టాండ్ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు రన్ ఫర్ జీసస్ ర్యాలీని కొనసాగించారు ఈ ర్యాలీలో అన్ని సంఘాల చర్చి పాస్టర్స్ విశ్వాసులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు సమాధిలో లేడు తిరిగి లేచాడు మరణము జయించాడు అని మాట్లాడుతూ సమాధి చేసిన మూడో రోజు కాలి సమాధి కనిపించడం రుజువు అన్నారు ఏసుక్రీస్తు సమాధుని గెలిచాడని అన్నారు ఏసుక్రీస్తు బ్రతికున్న కాలంలో నన్ను సిలువకేస్తారు చంపి సమాధి చేస్తారు ప్రజలందరి పాప పర్యారార్థ నిమిత్తం నన్ను సిలువకేస్తారు ప్రజలందరి కోసం రక్తం కార్చి మరణిస్తాను నన్ను పాతి పెడతారు మూడవ దినమున తిరిగి లేస్తానని పరిశుద్ధ గ్రంథంలో ప్రభువు చెప్పాడు చెప్పినట్టుగానే తిరిగి లేచాడని ఏసుక్రీస్తు సమాధిలో లేడు అని పునర్థానుడయ్యాడని మరణము జయించాడని వారు ప్రకటిస్తూ ర్యాలీని నిర్వహించారు




ఈ ర్యాలీలో జిల్లాలోని ప్రతి మండలం నుండి ప్రతి చర్చి నుండి పాస్టర్స్ మరియు విశ్వాసులు అభిమానులు యూత్ మరియు సంఘ పెద్దలు ఇందులో పాల్గొనడం జరిగింది.

# కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గా మల్లెపాక అశోక్

తొర్రూరు ఏప్రిల్ 19(నిజం చెప్పుతాం)జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జనరల్ సెక్రటరీ గా గెలుపొందిన ప్రముఖ న్యాయవాది మైలపాక అశోక్ గారిని ఎస్సి ఎస్టీ న్యాయవాద సంగం ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాద సమ్మేళనం కార్యక్రమం లో మన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కాడియం కావ్య సన్మానం చేసి సత్కరించారు.. న్యాయ వాదుల సంక్షేమ అభివృద్ధి కి తక్షణమే చర్యలు తీసుకుంటామని,మరియు పార్లమెంట్ లో 41(%ఋ%)సి ర్. పి. సి వాళ్ళ పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయం గురించి పార్లమెంట్ లో లెవా నెత్తుత అని ఎంపీ భరోసా ఇచ్చారు..కార్యక్రమం లో ఉమ్మడి వరంగల్ జిల్లా లోని అన్ని బార్ అసోసియేషన్ లో గెలుపొందిన ఎస్సీ ఎస్టీ న్యాయవాదులను సత్కరించారు బార్ కౌన్సిల్ మెంబెర్ భైరపాక



జయాకర్ , ఎం ఎల్ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వీరదాసు వెంకట రత్నం గారు, సభఅధ్యక్షులు దయాన్న, న్యాయవదులు

# నర్సంపేట కుమ్మరికుంట కాలనీ లో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**- పట్టించుకోని మిషన్ భగీరథ సిబ్బంది, మున్సిపాలిటీ అధికారులు - నీటి వృధాపై వార్డ్ సభ్యుల అగ్రహం**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 19(నిజం న్యూస్)మిషిన్ భగీరథ,మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యంతో తాగునీరు వృధాగా పోతోంది. నీటి వృధాను అరికట్టాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నర్సంపేట కుమ్మరి కుంట కాలనీలో తాగునీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల తీరుపై వార్డ్ ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి నీటి వృధాను అరికట్టాలని మిషన్ భగీరథ అధికారులను మరియు మున్సిపల్ అధికారులను కోరారు.



# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

**- సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అప్పలనాయుడు, ఈ ఈ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను సందర్శించిన గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్19, (నిజం చెపుతాం) వనదర్శిని లో భాగంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు వెంకటాపూర్ గల అర్బన్ ఫారెస్ట్ పార్కును సిరిసిల్ల గీతా నగర్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు చూపించడం జరిగింది. ఫారెస్ట్ లో ఉన్నటువంటి పకృతిని ఆస్వాదిస్తూ, పార్క్ లో గల ఆట వస్తువులతో ఆడుకోవడం జరిగింది. ఈ పార్క్ చాలా బాగుందని, కనుక ప్రతి ఒక్కరు సందర్శించి వినియోగించు కోవాలని కోరారు. ఈ సదుపాయాన్ని కల్పించినటు వంటి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి సిరిసిల్ల గర్ల్స్ హై స్కూల్ గీత నగర్ ఉపాధ్యాయురాలు శారదా మేడం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామాని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాయామ ఉపాధ్యాయుడు తడుకల సురేష్, డ్రాయింగ్ రమేష్ సార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లెళ్ళలో పోషణ పక్వాడ ప్రోగ్రామ్:



తంగళ్లపల్లి, ఏప్రిల్ 19, (నిజం చెపుతాం) తంగల్లపల్లి మండలం లోని జిల్లెళ్ళ గ్రామంలో సెక్టార్ అంగన్వాడీ టీచర్లు అందరూ కలసి పోషణ పక్వాడ ప్రోగ్రామ్ లో భాగంగా సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.డబ్ల్యూ.ఓ. లక్ష్మీ రాజం హాజరు అయ్యారు ఆయన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, 1000 రోజుల ప్రాముఖ్యత గురించిగర్భిణీ, బాలింతలకు పిల్లలకు అంగన్వాడీ అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉమారాణి సూపర్వైజర్ సుస్మిత, ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు హిందూజా, మాధవి, అరుణ్ బాబు, పోషణ అభియాన్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 19 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 26 తేదీ వరకు జిల్లా అధికారులు భూభారతి - 2025 చట్టంపై మండలాల్లో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.అందువల్ల ఏప్రిల్ 21 నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడోక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ మార్పును గమనించి సోమవారం నాటి ప్రజావాణికి ఫిర్యాదులతో కలెక్టరేట్ కు ఎవరు రావద్దని కోరారు.

# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టం



తిరుమలగిరి నిజం చెపుతాం ఏప్రిల్ 19 సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ సూర్యాపేట రెవిన్యూ డివిజన్ పరిధిలోని నాగారం మండల కేంద్రంలో పనిగిరి గ్రామంలో ఆనంద్ గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై ఏర్పాటు చేసిన అవగాహన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సదస్సుకు మాట్లాడుతూ ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్న తీసుకువచ్చినది అని అన్నారూ .వివాదాలులేనినియోజకవర్గంగా తుంగతుర్తి నియోజకవర్గాన్నితీర్చిదిద్దేందుకు భూ భారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. తమ ప్రభుత్వం 100 సంవత్సరాలు చెప్పుకునేలా ఒక గొప్ప చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రైతులకు మేలు జరిగేలా భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్నితీసుకువచ్చిందన్నారు భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని ధరణి వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని ప్రవేశపెట్టిన తర్వాత చట్టాన్ని తీసుకురావడం జరిగిందని జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ అమల్లోకి వస్తుందన్నారు .అంతేకాక ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా పదివేల మంది గ్రామ పాలనా అధికారులనునియమించనున్నామని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష

# మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపాం





**- ఇకపై భూ భారతి చట్టంతో ప్రతి సమస్య పరిష్కారం**

**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 19 (నిజం చెపుతాం)త పదేళ్ళుగా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టంతో రైతులకు ఉన్న భూ సమస్యలను గ్రామీణ స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చున ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు తూడి పేర్కొన్నారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఎంపీ డా.మల్లురవి, ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు.భూ భారతి చట్టంతో గ్రామాల్లో నెలకొన్న ప్రతి భూ సమస్యను పరిష్కరించుకోవచ్చునని సమస్యలున్న ప్రతి రైతు స్థానికంగా ఉండే తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఏఐసిసి సెక్రెటరీ సంపత్ కుమార్గ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతిని పరిరక్షిద్దాం ధరణిని వృక్షాలని కాపాడే బాధ్యత మనందరిది





**- ప్రకృతిని పరిరక్షించే బాధ్యత ప్రతి టీచర్ పై ఉంది..**

**- పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత**

**- డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ గోపాల్ నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 19 (నిజం చెపుతాం)కడ్తాల్ లో కాంక్లీవ్ ఫర్ ది బెటర్ ఎర్త్ వారి ఆధ్వర్యంలో తేదీ 19 4 2025 ఉదయం 10 గంటలకు గ్రీన్ రెవల్యూషన్ అనే ప్రోగ్రామ్ను రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో డిగ్రీ కాలేజీలు విద్యార్థులతో వారు 500 మంది విద్యార్థులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి యూనివర్సిటీలో ఈ స్కూల్లో కాలేజీలో టీచర్ చాలా బాధ్యతగా నిర్వహించాలని ప్రకృతిని పరిరక్షించే బాధ్యత ప్రతి టీచర్ పై ఉంటుందని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కన్స్యూమర్ యాక్టివేషన్ వెంకన్న బాబు, ప్రవీణ మేడం, డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ డి.గోపాల్ నారాయణ పాల్గొని విద్యార్థులు తయారు చేసిన స్టాల్లను పరిశీలించి అవగాహన కల్పించారు. ప్రకృతి చెట్లను పరీక్షించడం ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుని బాధ్యతని గోపాల్ నారాయణ స్టాల్ లో విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. చెట్లను సంరక్షించే బాధ్యత మన అందరిది. పర్యావరణ పరిరక్షణ మన బాధ్యతగా ప్రతి ఒక్కరు పని చేయాలని సుమారుగా 14 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని రెవల్యూషన్ కాంక్లీవ్ ఫర్ ది ఎర్త్ వాళ్ళు ప్రారంభించడం చాలా సంతోషదాయకమైనది అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడము భారతదేశానికి తెలంగాణ రాష్ట్రానికి ఒక శుభదినంగా పరిగణించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, వందే భారత రవీంద్ర సాయి, భాస్కర్,లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, దిలీప్, అనేకమంది శాస్త్రవేత్తలు ప్రొఫెసర్స్ పాల్గొని ఆనందదాయకమైనా శుభదినంగా పరిగణించాలి.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హత్య చేయించిన భార్య



**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

**- 5 లక్షల 50 వేలు నగదు,ఎటియోస్ కారు,5 సెల్ ఫోన్లు స్వాధీనం,**

**- సాంకేతిక పరిజ్ఞానంతో కేసును చెదించిన పోలీసులు**

**- హత్యకేసును చేదించిన అధికారులను సిబ్బందిని అభినందించిన ఎస్పీ**

**- 5 గురు నిందుతులు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 19 (నిజం చెపుతాం)కేసు వివరాలు వెల్లడించిన వనపర్తి ఎస్పీ, కామంతో కళు మూసుకుపోయి అక్రమ సంబంధాలకు , ఇతర వ్యామోహాలకు అలవాటుపడి బార్య భర్తను, భర్త భార్యను లేదా కడుపున పుట్టిన పిల్లలను చంపుకొని నిర్దాక్షణ్యంగా కుటుంబాలను చిదిమేసుకుంటున్నారు. ఇలాంటి సంఘటనే వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అతని భార్య సునీత గత కొంత కాలంగా నరేశ్ అనే మేస్త్రి దగ్గర పని చేస్తున్న క్రమంలో అక్కడే పనిచేస్తున్న శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన అరవింద్ అనే వక్తితో సునీతకు అక్రమసంబంధం ఏర్పడింది. ఈ విషయం సునీత భర్తకు తెలిసి అరవింద్ ను హెచ్చరించడం జరిగింది. అప్పటి నుండి మృతుడు తన భార్యను ఇబ్బంది పెడుతున్నాడు. అందుకు పగతో సునీత తన భర్త అడ్డు తొలగించమని అరవింద్ కు చెప్పినది. తేదీ 18. 03.2025 రోజు సాయంత్రం అరవింద్ తన స్నేహితులు అయిన భగవంతు, గిరి ముగ్గురు అయ్యవారిపల్లిలో మద్యం తాగుతూ అరవింద్ నేను రేపు సాయంత్రం నా యొక్క స్నేహితుని కారు తీసుకొని అయ్యవారిపల్లికి వచ్చి మిమ్మల్ని ఎక్కించుకోని సూగూరుకి వెళ్ళి ఆంజనేయులు ద్వారా రవిని మద్యం త్రాగడానికని పిలిపించి ఊరి బయటకు తీసుకెళ్లి చంపాలని పథకం వేసుకున్నారు. అనుకున్నట్టుగా 19.03.2025వ తేదీ సాయంత్రం అరవింద్ తన స్నేహితుడైన సుగూరుకు చెందిన బాష యొక్క కారు టీఎస్ 08 జి ఆర్ 6492 ను అవసరం ఉందని తీసుకొని అయ్యవారిపల్లికి వచ్చి భగవంతు, గిరిని ఎక్కించుకొని వెంకటాపురం వచ్చి ఒక కిరాణం షాపులో మద్యం బాటిల్స్ మరియు పథకం ప్రకారం వాటర్ బాటిల్స్ ప్యాకేజీ కవర్ లు మరియు చేతులకు వేసుకోవడానికి నల్ల కవర్స్ తీసుకున్నారు. అక్కడి నుండి సూగూరుకు వెళ్ళి ఆంజనేయులుతో రవికి ఫోన్ చేయించి మద్యం త్రాగుదామని అంబేద్కర్ బొమ్మ దగ్గరకి పిలిపించి, కారులో ఎక్కించుకుని కొత్త సూగుర్, పాత సూగుర్ మధ్యల గల శ్మశానవాటిక దగ్గర కూర్చుని మద్యం తాగుతూ రవికి ఎక్కువ తాగించి మత్తులోకి వెళ్ళేలా చేసి రాత్రి అందాజా 08:00 గంలకు పథకం ప్రకారం అందరూ కలిసి రవి ముఖానికి ప్లాస్టిక్ కవర్లు చుట్టి ఊపిరి ఆడకుండా చేసి చంపినారు. ఎవరికీ అనుమానం రాకూడదని కొత్తసూగూరు ఊరి బయట రోడ్ పక్కన శవాన్ని ఉంచి, నేరానికి ఉపయోగించిన ప్లాస్టిక్ కవర్లను బూడిదపాడు దగ్గర వాగులో పడవేసి వెళ్ళిపోయినట్టుగా నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్క రైతుకు భూమి హక్కును కల్పించడమే భూభారతి చట్టం యొక్క లక్ష్యం





**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**- ఎంపీ డాక్టర్ మల్లు రవి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 19 (నిజం చెపుతాం)ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం క్రింద ఈ రోజు జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల తాసిల్దార్ ఆఫీస్ లో మరియు నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం గగ్గలపల్లి తేజ కన్వెన్షన్ హాల్లో పైలట్ ప్రాజెక్టు రైతులకు భూ భారతి చట్టం పై నిర్వహించే రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమంలో రెవెన్యూ గృహ నిర్మాణాల మరియు ఐ,పిఆర్ శాఖల పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గార్లతో కలిసి పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ,ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం. భూ భారతి చట్టం పై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలి. భూ భారతి చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను సరళమైన భాషలో ప్రజలకు వివరించాలి.గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిలో చాలా పొరపాట్లు జరిగాయి.ధరణిని అడ్డంపెట్టుకొని గత పాలకులు వేల ఎకరాల భూమిని కబ్జా చేశారు.ధరణి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి.తెలంగాణను భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే భూ భారతి 2025 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినట్లు ఎంపీ మల్లు రవి గారు తెలిపారు.భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి ,శాసనమండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్ రెడ్డి ,వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి గారు,ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్,గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ లు సంతోష్ గార్లు, అడిషనల్ కలెక్టర్,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటల సాగుతో రైతులకు నెలసరి ఆదాయం




తుంగతుర్తి, ఏప్రిల్ 19 నిజం చెపుతాం దీర్ఘ కాలం పంట అయినా ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి నెల నెల ఆదాయం పొందాలని డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ అశోక్ అన్నారు. తుంగతుర్తి మండలం బండ రామరం గ్రామంలోని ఐ కే పి వద్ద కొనుగోలు కేంద్రం వద్ద ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేయడం వలన రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారుఆయిల్ పామ్ తోట నాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది వారు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు, అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూ. 4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు వారు సూచించారు. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగుచేస్తున్న పలు క్షేత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు ఎలగందుల రమేష్, రైతు గడ్డం సత్యనారాయణ, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చిల్లేపల్లి బీసీ గురుకుల పాఠశాలలో గురుకుల పోటీ పరీక్షకు సర్వం సిద్ధం




నేరేడుచర్ల, ఏప్రిల్ 19 (నిజం చెపుతాం న్యూస్): మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిగిన ఖాళీ సీట్లకు నేడు నిర్వహించే పరీక్షకు సర్వం సిద్ధం చేసినట్లు పరీక్షా కేంద్రం సీఎస్ శ్రీనివాస్, డీఓ అనుకరణలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని చిల్లేపల్లిలోని బీసీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసే పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 240 విద్యార్థులు పరీక్ష హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు కొనసాగే పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని కోరారు. అలస్యం అయితే పరీక్షా కేంద్రానికి అనుమంతిచబడనట్లు తెలిపారు.

# గేట్ కాలేజీ బిల్డింగ్ పై నుంచి దూకి బీటెక్ విద్యార్థి సూసైడ్



చిలుకూరు ఏప్రిల్ 19:( నిజం చెబుతాం) కాలేజీ బిల్డింగు పైనుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు ఈ ఘటన చిలుకూరు మండలం రామాపురం గ్రామంలోని గేటు కాలేజీలో చోటుచేసుకుంది.మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పిగుడుపల్లి గ్రామానికి చెందిన కృష్ణవేణి రామాపురంలోని గేట్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. ఉగాది సెలవులకు ఇంటికి వెళ్లిన కృష్ణవేణి తల్లితో కలిసి శుక్రవారం రోజే కాలేజీకి వచ్చింది. తల్లితో కలిసి కాలేజీ హాస్టల్లో నిద్రించిన కృష్ణవేణి.. శనివారం తెల్లవారుజామున వాష్ రూమ్కి వెళ్తున్న చెప్పి బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది.గమనించిన విద్యార్థులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. కృష్ణవేణిని ఆసుపత్రికి పరిశీలించగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కృష్ణవేణి ఆత్మహత్యకు గల కారణాలపై వివిధ కోణాల్లో ఆరా తీస్తున్నారు.తమ కూతురికి కాలేజీలో ఎలాంటి గొడవలు లేవు. తనతో ఎలాంటి డిస్కషన్ చేయలేదని చెబుతోంది. తమ కూతురికి ఎలాంటి సమస్యలు లేవు.. చాలా బాగుండేది.. ఆత్మహత్య చేసుకునే ముందు తనతో ఎలాంటి విషయాలు చెప్పలేదని చెప్పింది. అయితే కృష్ణవేణి చివరగా మాట్లాడినటువంటి ఫోన్ కాల్ డేటా ఆధారంగా.. పోలీసులు విచారణ ప్రారంభించారు. నిన్న రాత్రి మంచిర్యాల జిల్లాకు చెందిన వ్యక్తితోటే మూడు సార్లు ఫోన్ మాట్లాడినట్లు తెలిసింది. తరుచూ కూడా అతనితో కాల్ సంభాషణ ఉన్నట్లు కూడా పోలీసులు గుర్తించారు. ఆ ఫోన్లో నెంబర్ కూడా మై సోల్ అని పెట్టుకుంది. కాబట్టి ఖచ్చితంగా ఆమెకు ప్రేమ వ్యవహారమే ఆత్మహత్యకు కారణమా అని పోలీసులు అనుమానిస్తున్నారు.

# రాజీవ్ యువ వికాసం ఆన్లైన్ దరఖాస్తులు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలి

– మండల పరిషత్ అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి.

–నేరేడుచర్ల, ఏప్రిల్ 19(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండలంలోని రాజీవ్ యువ వికాసం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న జిరాక్స్ ఫేపర్లను ఈనెల 21లోపు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు ఈనెల 14 వరకు ఆన్లైన్లో రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న సంబంధిత పత్రాలను 21 సాయంత్రం వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరారు.ఎ

# కార్మిక సోదరులు మే డేను జయప్రదం చేయాలి

**- సీ.పి.ఎం.మండల శాఖ కార్యదర్శి సిరికొండ శ్రీను.**



నేరేడుచర్ల, ఏప్రిల్ 19(నిజం చెపుతాం న్యూస్):ప్రపంచ కార్మికుల దినోత్సవం అయిన మే డేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను అన్నారు. శనివారం మండలంలో పెంచికల్ చిన్న గ్రామంలో నిర్వహించిన సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపిన దాడిలో తమ రక్తాన్ని చిందిచిపోరాడి కార్మిలకులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు. అప్పటి నుంచి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే 1న మేడే ఉత్సవాలను జరుకుంటున్నారని అన్నారు. నేడు బిజేపీ ప్రభుత్వం కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందన్నారు. దానికి వ్యతిరేకించడం కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని కోరారు. సమావేశంలో సీపీఎం నాయకులు అల్వాల శ్రీదర్, మామిడి నాగ సైదులు, కట్ట మధుబాబు, మచ్చ సోమయ్య, చలసాని అప్పారావు, బొప్పన సులోచన రాణి, బుడిగ ధనుంయ, శ్రీనివాస్, ఆరె వెంకటయ్య సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం ఆంజనేయస్వామి ప్రత్యేక పూజలు పాల్గొన్న దేశముఖ్ రాధికా అరుణ్ కుమార్



హుజూర్ నగర్ ఏప్రిల్ 19 నిజం చెపుతాం చెప్తా న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శనివారం సందర్భంగా హుజూర్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైనటువంటి దేశముఖ్ రాధికా అరుణ్ కుమార్ శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, స్వామివారికి పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మేడే వేడుకలు విజయవంతం చేయాలని

**- ఐ.ఎన్.టి. యు.సి. అనుబంధ కార్మిక సంఘం పిలుపు.**



నేరేడుచర్ల, ఏప్రిల్19(నిజం చెపుతాం న్యూస్): నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య కోరారు. నేరేడుచర్ల పట్టణంలో అడ్డ కూలిల సెంటర్ నందు ఐ ఎన్ టి యు సి. అనుబంధ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నన్నేపంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ ఎన్ టి యు సి.నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం జరుపుకునే పండుగ మేడే అని అన్నారు. కార్మిక హక్కుల కోసం పోరాడిన మహనీయులను స్మరించే రోజునే మేడే అని అన్నారు. నేరేడుచర్ల పట్టణంలో వచ్చే మేడేనీ ఐ ఎన్ టి యు సి అనుబంధ యూనియన్లు అన్ని పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సలహాదారులు ఇంజమూరి మల్లయ్య కోశాధికారి సందీప్ జనరల్ సెక్రటరీ కుర్రి వెంకన్న అమరారాపు శ్రీరాములు మహేష్ వెంకటేష్ వేణు జ్ఞానేష్ బాబు ఇతరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- తాళ్లమల్కాపురంలో తెలుగుదేశం సభ్యత్వ కార్డుల పంపిణీ**
**- టిడిపి నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్**



గరిడేపల్లి ఏప్రిల్ 19 (నిజం చెపుతాం) తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురంలో తెలుగుదేశం ఇన్సూరెన్స్ సభ్యత్వ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని ఏదైనా ప్రమాదంలో సభ్యత్వం ఉన్న కార్యకర్త మరణిస్తే 5 లక్షల బీమా సౌకర్యాన్ని పార్టీ కల్పించిందని అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ లభిస్తుందని , నేటి పాలకుల పనితీరు నచ్చక పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాడమే ఇందుకు నిదర్శనం అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతున్నదని అందరూ సభ్యత్వకార్డులను స్వీకరించాలని కోరారు. వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగత నిర్మాణం చేపట్టి పార్టీని బలోపేతం చేస్తున్నామని మండవ వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. త్వరలో వార్డు గ్రామ మండల కమిటీ నిర్మాణాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల మల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు చామకూరి రామ్మూర్తి గౌడ్, వార్డు సభ్యులు బత్తిని లక్ష్మయ్య గౌడ్, మండవ శేష గౌడ్ , అనంత నరసయ్య గౌడ్ , మేకపోతుల రామకృష్ణ , అనంతు కాశయ్య, వట్టుకూటి వెంకటేశ్వర్లు, కోట వెంకటేశ్వర్లు, కత్తి వెంకటేశ్వర్లుకోట అంజయ్య , కోట సైదులు, గుండెపగు అభి, కోట ప్రవీణ్, కుర్రి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి లో ముందస్తు బడిబాట కార్యక్రమం

గరిడేపల్లి ఏప్రిల్ 19 (నిజం చెపుతాం) గరిడేపల్లి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చాలా ఉత్సాహపరితంగా ముందస్తు బడి బాట కార్యక్రమం మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం రోజు విద్యార్థులతో ర్యాలీగా వీధులలో తిరుగుతూ మరియు ప్రాథమిక పాఠశాలలు ఎంపీపీ ఎస్ గరిడేపల్లి, ఎంపీపీ ఎస్ తుంబాయిగడ్డ, ఎంపీపీ ఎస్ గుండాలమిట్ట, పాఠశాలలో ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థులును మరియు వారి తల్లిదండ్రులను కలవడం జరిగింది."ప్రైవేట్ పాఠశాల వద్దు - ప్రభుత్వ పాఠశాల ముద్దు" "బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి" అని నినాదాలు ఇస్తూ బడిబాట ర్యాలీ తీసినారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వము విద్యార్థులకు అనేక రకాలు అనగా మధ్యాహ్న భోజనం వారానికి మూడు గుడ్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, ఉచిత ఏకరూప దుస్తులు, మరియు రాగి జావా, సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నాము. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో బాగా చదువుకున్న ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తారని ఇంటింటికి తిరిగి బడిబాట ప్రచారం చేయడం జరిగింది. శనివారం రోజు జడ్.పి.హెచ్.ఎస్ గరిడేపల్లి పాఠశాలలో ఆరవ తరగతి లో పదిమంది విద్యార్థులు చేరినారు.

# రేగుల గండిలో మెడికల్ క్యాంప్

**-మండల్ లీగల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో**
**-మండల్ లీగల్ సర్వీసెస్ చైర్మన్ కంబపు సూరి రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రేగుల గండి గ్రామంలో మణుగూరు బార్ అసోసియేషన్ సభ్యులు మిత్రులు మహిళా న్యాయవాదులు అందరు రేగుల గండి గ్రామంలో ఉదయం7:30 గంటలకు మండల్ లీగల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మండల్ లీగల్ సర్వీసెస్ చైర్మన్ కంబపు సూరి రెడ్డి విచ్చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా రేగులగండి గ్రామ ప్రజలకు వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందచేశారు ప్రెసిడెంట్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, చిర్ర రవికుమార్, సర్వేశ్వరరావు,



పోశం భాస్కర్, పద్మావతి, సరస్వతి, నగేష్ కుమార్, రమేష్, గురు కృష్ణ, వెంకటరత్నం ఆర్ఎంపి సుభాని, కోర్టు సిబ్బంది, మరియు గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్, నర్సులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కరకట్ట పునర్మాణం పనులు చేపట్టి లోతట్టు ప్రాంతాలను కాపాడాలి..

**- ఎం బి నర్సారెడ్డి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు...**

భద్రాచలం ఏప్రిల్ 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కరకట్ట ఎత్తు వెడల్పు పెంచి లూయిజుల మరమ్మతులు చేపట్టి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ ముదిరాజ్ బజార్,రామాలయ పరిసర ప్రాంతాలను వరద ముప్పు నుండి కాపాడాలి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సిపిఐఎం ఇంటింటి సర్వేలో భాగంగా ముదిరాజ్ బజార్ రామాలయం ప్రాంతాలలో స్థానిక సంస్థల సర్వేను నిర్వహించారు ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు సిపిఐ ఎం బృందం దృష్టికి ముంపు సమస్యను తీసుకువస్తూ 20 22సంవత్సరంలో వచ్చిన వరదలతో ఈ ప్రాంత ప్రజలు సర్వం కోల్పోయారని మళ్లీ వర్షాకాలం రాబోయేలోపే కరకట్ట పనులు పూర్తి చేయాలని విన్నపించారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి నర్సారెడ్డి మాట్లాడుతూ ముంపు సమస్య పరిష్కారం కోసం సిపిఐఎం ఆధ్వర్యంలో పాదయాత్ర సైతం చేసామని గుర్తు చేశారు. ఓ పక్క డంపింగ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే జూలై ఆగస్టు సెప్టెంబర్ మూడు నెలల పాటు వరదలతోఈప్రాంతంఅతలాకుతలమవుతుందని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దక్షిణయోధ్యగా పేరుగాంచిన



భద్రాచలంరామాలయ పరిషత్ ప్రాంతాలు గోదారి లో జల సమాధి అవుతుంటే పాలకులు నిమ్మకునీరెక్కినట్టువ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ సంవత్సరం అధిక వర్షపాత నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ అధికారులు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే మేల్కొని కరకట్ట పూననిర్మాణ పనులు చేపట్టాలని లేనియెడల సీపీఐఎం ఆధ్వర్యంలో మరోఉద్యమానికిసిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కమిటీ సభ్యులు చుక్క మాధవరావు ధనకొండ రాఘవయ్య శాఖ కార్యదర్శి ధనలక్ష్మి ఆది హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య

భద్రాచలం ఏప్రిల్ 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం పట్టణంలో,అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర భద్రాచలం పట్టణం పాత మార్కెట్ మహాత్మ గాంధీ కూడలి నుండి అంబేద్కర్ కూడలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు పదయత్ర చేయడం జరిగింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య,భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు,మరియు తెలంగాణ రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ మరియు భద్రాచల నియోజకవర్గ కోఆర్డినేటర్ ప్రమోద్,ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు అనంతరం వీరయ్య, మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమాత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని.ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాడ కోసంవిద్వేషాలురెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్



బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు.రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సమ్మిదాన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఎమ్మెల్యేతెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీనిర్వహించాలన్నారు.టీపీసీసీ సెక్రటరీ ప్రమోద్, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో మరోసారి సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు

భద్రాచలం ఏప్రిల్ 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శుక్రవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి మరోసారి సత్తా చాటారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎండి సన తబస్సుమ్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 27851 ర్యాంక్ సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. అంతేకాకుండా మోతుకూరి,తేజ 35828 ర్యాంకు సాధించి సత్తా చాటగా కవురు జాహ్నవి సైతం ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి లో 44598 ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆవరణలో జరిగిన అభినందన సభలో విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస వర ప్రసాద్ బాబు కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు మాట్లాడుతూ మొదటి దశ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు నేడు విడుదల చేసిన ఫలితాలను సైతం సత్తా చాటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచారని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు నిరంతర పరివేక్షణ వ్యక్తిగత శ్రద్ధతో ప్రతి సంవత్సరం జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు సాధిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ ఫలితాలతో



తమపై ఉన్న బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించి ఈ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది ఎండీ. బషీర్ తదితరులు పాల్గొనగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు.

# చదువుల తల్లికి అండగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్

- ఏజెన్సీలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం
- ఏ.సీ.పి.విక్రాంత్ కుమార్ సింగ్

భద్రాచలం ఏప్రిల్ 19 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అశ్వాపురం మండలం చింతిర్యాల గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని సెట్టి సింధు కి బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది.తల్లిదండ్రులు రోజు కూలి పనులకు వెళుతూ జీవనం సాగిస్తూ.ఆర్థికంగాఇబ్బందిపడుతుండటంతో విద్యార్థి యొక్క చదువు కష్టంగా మారడంతో పేద విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా ట్రస్టు సభ్యులు దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏ.సి.పివిక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా నిరుపేద విద్యార్థిని బిఎస్సి నర్సింగ్ చదువు కోసం 22,000/- వేల రూపాయలు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగాఏ.సి.పి,విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద విద్యార్థినికి నేనున్నానంటూ ముందుకు వచ్చి విద్యార్థిని చదువు కోసం ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు.

అలాగే విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతూ ట్రస్టు నిర్వాహకులు అందిస్తున్న ఆర్థిక సహకారంతో ఇష్టంతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ పేద విద్యార్థినికి చదువుకోవాలని తపన ఆకాంక్ష ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి ట్రస్ట్ సభ్యులు సహకారంతో పేద విద్యార్థినికి 22 వేల రూపాయలు బి.ఎస్.సి.నర్సింగ్ చదువు కోసం అందజేసి విద్యార్థిని




భవిష్యత్తుకు భరోసనిచ్చామని తెలిపారు. పేద విద్యార్థిని చదువు కోసం అడగగానే స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థిని బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. చదువుకు పేదరికం అడ్డు కాదని అన్నారు.ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం కోసం నిరంతరం కృషి చేస్తే విజయం సొంతం అవుతుందని అన్నారు. భవిష్యత్తులో డాక్టర్ అవ్వాలనే లక్ష్యంతో బాగా చదివి వైద్య విద్యలో రాణించాలని కోరారు.ఈ పేద విద్యార్థి చదువు కోసం 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్,కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్,కోమటిరెడ్డి. చైతన్య , జయరాం, జె.నాగరాజు బూరం నవీన్ ,ఎడ్విన్ కిషోర్, మహమ్మద్. సింధా , జాబిల్లి హాస్పిటల్ నిర్వాహకులు ఫణి , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో నిరుద్యోగ యువతీ యువకులకు సదవకాశం:

**- యువజన అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డిలి**
**- బోనకల్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు నియోజకవర్గ స్థాయి సమావేశ%శీ**

%బోనకల్, ఏప్రిల్ 19. నిజం చెపుతా%శీ%:బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక , ఇంధన శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర నియోజకవర్గం లో ఉన్నటువంటి నిరుద్యోగుల కోసం వారి భవిష్యత్తు బాగుండాలని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు తీసుకురావాలని సదుద్దేశంతో ఈ నెల 21వ తేదీన మధిర పట్టణంలో రెడ్డి గార్డెన్స్ నందు మెగా ఉద్యోగ మేల 80 సంస్థలు 5000 ఉద్యోగాలు కల్పించాలని ప్రజా పాలన ప్రభుత్వం నిర్వహించే ఈ ఉద్యోగమేళాలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతి యువకులు ప్రభుత్వం నిర్వహించే ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ బాబు, మోదుగు సుధీర్ బాబు, బోనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మతోట జనప్రియ కుమార్, నియోజకవర్గ ఉ






పాధ్యక్షులు పర్సగాని వేణు, మధిర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ, ఎర్రుపాలెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నంద్రు బాబురావు, జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ భూక్య భద్రం నాయక్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కూరపాటి ప్రవీణ్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా జైబాపు, జై భీం, జై సంవిధానం రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం (నిజంచెపుతాం):లక్ష్మీదేవిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము.చౌదరి ఆధ్వర్యంలో జైబాపు, జై భీం, జై సంవిధానం రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు మాలోత్.రాందాస్ నాయక్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ బీజేపీ పాలకులు దేశంలో భారత రాజ్యాంగం స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయుటకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతకాలం భారతదేశంలో గాంధీజీ ఐడియాలజీని, డా,,బిఆర్ అంబేద్కర్ చే రచించబడిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నంతకాలం ఎవరూ మార్చలేరని చెప్పారు. ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలతో రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జై బాపు, జై భీం, జై సంవిధానం, లక్ష్మిదేవిపల్లి మండల ఇంచార్జీ దళ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి జగన్, ఏనుగుల




అర్జున్ రావు,ఎల్లావుల పాపారావు, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా,బలరాం నాయక్, బండ వెంకటేశ్వర్లు, ముద్దంగుల శేఖర్,గోలి శ్రీను, ఈశ్వర్, తరాల కుమార్, బుర్ర రామారావు, చంద్రారెడ్డి, ఏనుగుల వెంగళరావు, సతీష్ ఆర్.ఎం.పి, ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, ఆకుతోట ఆంజనేయులు, బుర్ర వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బిజెపి కుతంత్రాలను తిప్పి కొట్టాలి

**- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

భద్రాద్రి కొత్తగూడెం (నిజం చెపుతాం):బిజెపి కుతంత్రాలను కాంగ్రెస్ శ్రేణులు ప్రజలు తిప్పి కొట్టాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ సన్నాహాక కార్యక్రమం సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతు అహింసా మార్గంలో స్వాతంత్రం తెచ్చిన మహాత్మగాంధీ రాజ్యాంగం రాసి మనకు ఎన్నో హక్కులు కల్పించిన అంబేద్కర్ లపై బీజేపీ విషం చిమ్ముతు ఆ మహానుభావుల పేర్లను ప్రజల మనసుల నుండి తీసేయాలనే కుట్రలు పన్నుతుందని బీజేపీ కుతంత్రాలను తిప్పికొట్టెందుకే కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల కో-ఆర్డినేటర్ చింతిర్యాల రవి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, జెబి శౌరి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి,




టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, భాగం మోహన్ రావు, మాజీ ఎంపిటిసి కసనబోయిన భద్రం, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు కరీం పాషా, మాజీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ అబీద్, కిసాన్ సెల్ మండలాద్యక్ష్యుడు నాగార్జున, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# వెదురు సాగుపై అవగాహన కల్పించాలి

## - సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత



భద్రాద్రి కొత్తగూడెం( నిజం చెపుతా%శీ%):జిల్లాలో వెదురు సాగుపై రైతులకు అవగాహన కల్పించి వెదురు సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సీఈవోలు జిల్లా సమాఖ్య సభ్యులు ఏపీఎంలతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జరిగిన మిర్చి కొనుగోలు వివరాలను డైరెక్టర్ రజిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ పీసీల ద్వారా ఇప్పటివరకు సుమారు ఒక కోటి రూపాయల టర్నోవర్ చేశారని ఇంకా టర్నోవర్ పెంచాలని అధికారులకు సూచించారు. గుండాల ములకలపల్లి చంద్రుగొండ మండలంలో వెదురు రైతులకు గుర్తింపు ఆన్లైన్ నందు డేటా ఎంట్రీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రైతులకు వెదురు సాగు వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమీకృత వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించాలని నాచురల్ ఫార్మింగ్ సీఆర్పీల పనితీరు పై ఈ సమావేశంలో చర్చించారు. మునగ సాగు మునగాకుల సేకరణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎఫ్ పి సి కోఆర్డినేటర్ శ్రీనివాస్, టిపిఎం ఫార్మా వెంకయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి






## - రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం (నిజం చెపుతాం):రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు సన్న బియ్యం పంపిణీ త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని త్రాగునీరు నీడ ఏర్పాట్లు చేయాలని ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అతను కలెక్టర్ విద్యాచందన తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా నీటి పారుదల శాఖ ఈఈ అర్జున్ రావు, మిషన్ భగీరథ ఈఈలు తిరుమలేష్ నలిని పౌరసరఫరాల శాఖ అధికారులు త్రినాథ్ బాబు రుక్మిణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ రోహిత్ రాజ్‌కు ఘన సన్మానం...



భద్రాద్రి కొత్తగూడెం (నిజం చెపుతాం):బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుటకు పూర్తి సహాయ సహకారాలు అందించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజుకు శనివారం అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ దళిత సంఘాల ఆధ్వర్యంలో శాలువ కప్పి గౌతమ బుద్ధుడి చిత్రపటాన్ని బహూకరించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జేబి.శౌరి, అంబేడ్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మారపాక రమేష్, దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ అంబేడ్కర్ సెంటర్ లో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకలని నిర్వహించారని పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఈ సందర్భంగా ఎంతో సహకరిస్తూ శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగనీయకుండా ట్రాఫిక్ ని డైవర్ట్ చేస్తూ వేలాదిగా వచ్చినటువంటి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగనీయకుండా అన్ని రకాల సహాయ సహకారాలు అందించారని మూడు రోజుల ముందు నుండే పోలీసు వారు కమిటీ వారిని సమన్వయం చేస్తూ అంబేడ్కర్ ఉత్సవాన్ని ఘనంగా జరపడానికి ఎంతో సహకరించారని వక్తలు ఉద్ఘాటించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జేబీ శౌరి, కూసపాటి శ్రీనివాస్ మాదిగ, మధుసూదన్ చిన్ని, మంద హనుమంతు, హైకోర్టు న్యాయవాది యెర్రా కామేష్, సుబ్బారావు నాగేందర్ బుస్సి, చదలవాడ సూరి, మందా సాంబయ్య, గడ్డం రాజశేఖర్, అజ్మీర సురేష్ నాయక్, దాసరి సారథి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేగం తగ్గించండి... ప్రాణాలు కాపాడుకోండి

## - చర్ల,సిఐ రాజు వర్మ



చర్ల ఏప్రిల్ 18 (నిజం చెపుతాం)వేగం తగ్గించుకుని ప్రాణాలు కాపాడుకోవాలని చర్ల సిఐ రాజు వర్మ పేర్కొన్నారు.శనివారం రాళ్ల గూడెం గ్రామ సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లను హెచ్చరించారు.వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగంగా డ్రైవింగ్ చేసి ప్రాణాలు కోల్పోవద్దని కోరారు.మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇచ్చే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలను తనిఖీలు చేసి అనుమానితులను ప్రశ్నించి వదిలివేశారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు నర్సిరెడ్డి.కేశవ్.పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలో పోషణ పక్ష వారోత్సవం



మాడ్గుల ఏప్రిల్ 1(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని నర్సాయపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్షం వారోత్సవాలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయమ్మ మాట్లాడుతూ కార్బోహైడ్రేట్లు,ప్రోటీన్లు ఆరోగ్యకరమైన కొవ్వులు ఫైబర్ల మిశ్రమాలతో కూడిన ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని గర్భిణీ మహిళలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రెండేళ్ల వరకు ఆకుకూరలు, కూరగాయలు పండ్లు తినడం వల్ల బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారని జయమ్మ పేర్కొన్నారు.కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సూదిని అనిత, ఏఎన్ఎం,ఆశా కార్యకర్త, కిశోర బాలికలు, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అక్రమంగా మట్టి,ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

## - తహసిల్దార్ వినయ్ సాగర్..



మాడ్గుల ఏప్రిల్19 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని 33 గ్రామ పంచాయతీలలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ఇసుక,నల్లమట్టి,మొరం,ఎర్ర మట్టి,రేషన్ బియ్యం,మత్తు పదార్థాలు రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని మాడ్గుల తాసిల్దార్ వినయ్ సాగర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతు మండల కేంద్రంతో పాటు అందుగుల,గిరి కొత్తపల్లి, అన్నేబోయనపల్లి,సుద్దపల్లి, అప్పారెడ్డిపల్లి,నాగిళ్ళ,దొడ్లపహాడ్, ఇర్విన్,ఆవురుపల్లి,కొల్కులపల్లి వీటితోపాటు ఇంకొన్ని గ్రామాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# లెవెల్ విన్నర్స్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో హత్య

## - షాద్ నగర్ లో వీడిన హత్య కేసు మిస్టరీ



షాద్ నగర్ ఏప్రిల్ 19 (నిజం చెపుతాం )షాద్ నగర్ లో లెవెల్ విన్నర్స్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో ఓ వ్యక్తిని సుపారి ఇచ్చి మరి దారుణంగా పొడిచి హత్య చేశారు. హత్యకు గురైన వ్యక్తి చేతిపై "జై బాలయ్య అనే పచ్చబొట్టు" తప్ప ఇతర వివరాలు కనిపించలేదు. ఈ కేసును సవాలుగా స్వీకరించిన షాద్ నగర్ పోలీసులు అనతి కాలంలోనే కేసు మిస్టరీని ఛేదించి ఫలితం రాబట్టారు. ఈ సుపరి హత్య కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేసి ఒక కారు మూడు మొబైల్స్ ఫోన్లను సీజ్ చేశారు. శనివారం శంషాబాద్ ఇంచార్జ్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసు వివరాలను వెల్లడించారు.

లెవెల్ విన్నర్స్ ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో..


ఏప్రిల్ 12వ తేదీన లింగారెడ్డిగూడెం శివారులో ఎంఎస్ఎన్ కంపెనీ సమీపంలో ఎన్హెచ్ 44 రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో గుర్తుతెలియని దాదాపు 30 సంవత్సరాల యువకుడు హత్యకు గురై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సదరు వ్యక్తి గొంతు కోసి కడుపులో కత్తిపోట్లతో దారుణంగా పొడిచి చంపారు. అతడి చేతి పై జై బాలయ్య అనే పచ్చబొట్టు ఉండడంతో కేసులో ప్రధానంగా సంచలనం రేకెత్తించింది. క్రైమ్ నెంబర్ 395/ 2025 అండర్ సెక్షన్ 103 బిఎన్ఎస్ ప్రకారం పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో కేసు నమోదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తి కాబట్టి పంచాయతీ కార్యదర్శి బుద్ధ ప్రవీణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో కిలారి సాయి రాహుల్ (23) హత్యకు గురైనట్లు పోలీసులు నిర్ధారించారు. ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు పరిధిలోని చిన్నదేవుల పురం గ్రామానికి చెందిన సాయి రాహుల్ అతడి స్నేహితుడు అదే గ్రామానికి చెందిన శాఖమూరి వెంకటేష్ ప్రధాన సూత్రధారి. విన్నర్స్ ఆన్లైన్ క్యాసినో అనే ఆన్లైన్ బెట్టింగ్ ఆటను సాయి రాహుల్ కు చూపించి ఆడమని ప్రోత్సహిస్తాడు. 15 లక్షల రూపాయల వరకు రాహుల్ బెట్టింగ్లు కోల్పోతాడనీ పోలీసులు వెల్లడించారు. అయితే వెంకటేష్ తన వద్ద ఉన్న 3 లక్షల రూపాయలతో మళ్లీ బెట్టింగ్ ఆడగా ఓడిపోతాడని తెలిపారు. ఇట్టి డబ్బులు విషయంలో వెంకటేష్ సాయి రాహుల్ మధ్య ఘర్షణ జరుగుతుందనీ మృతుడు మీ డబ్బుల విషయమై ఇవ్వనని తేల్చి చెప్పగా సూరారం లో తన స్నేహితుడైన కార్ డ్రైవర్ సహాయంతో సాయి రాహుల్ ను చంపేందుకు కుత్బుల్లాపూర్ లో కత్తులు కొనుగోలు చేశారనీ వివరించారు. ఏప్రిల్ 12వ తేదీన రాత్రి పదిన్నర గంటల సమయంలో సాయి రాహుల్ను లింగారెడ్డిగూడెం నిర్మాణ ప్రదేశానికి పిలిపించి అందరూ కలిసి మద్యం సేవించి రాహుల్ ను కత్తితో మెడపై కోసి కడుపులో చాతిలో పొడిచి దారుణంగా హత్య చేసి శవాన్ని అక్కడే పడేసి వెళ్లారని పోలీసులకు తెలిపారు. అద్దెకు తీసుకొచ్చిన కారు ఇతర బైక్ పై అందరూ ఎక్కడికి వారు అక్కడికి వెళ్లిపోయారు. నేరస్తులు బహదూర్ పల్లి గండిమైసమ్మ వద్ద ఉన్న సదరు వ్యక్తి వద్ద రాత్రికి ఆశ్రయం పొంది అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపారు. ఇందులో 50 వేల రూపాయల చొప్పున ఇద్దరికీ ఇచ్చి ఆ తర్వాత రెండు లక్షల రూపాయలు ఇస్తానని వెంకటేష్ ఒప్పుకున్నాడు. అదేవిధంగా నేరస్తులకు 15 వేల రూపాయలు ఇచ్చేశారు.

కేసులో పురోగతి..

కేసు చేదించిన విధానాన్ని ఇన్చార్జి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. ఆరాంఘర్ చౌరస్తా వద్ద షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో డిఐ వెంకటేశ్వర్లు ఎస్సై శరత్ తదితర సిబ్బంది కేసును పరిశోధించి ఫలితం సాధించినట్లు తెలిపారు. అడిషనల్ డిసిపి కె రామ్ కుమార్ ఇంచార్జ్ ఏసిపి హుస్సేన్ నాయుడు టెక్నికల్ సీఐ సంజయ్ కుమార్ అదేవిధంగా ఎస్ ఓ టి తదితర విభాగాల అధికారుల బృందం కేసు పురోగతికి సహకరించినట్లు అధికారి తెలిపారు వీరికి తగిన రివార్డులను కూడా పై అధికారులతో ఇప్పించడం జరుగుతుందని తెలిపారు..

# జి పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాలలో 29వ వార్షికోత్సవం





గండిపేట్, ఏప్రిల్ 19 (నిజం చెపుతాం): ఫార్మసీరంగంలో మంచి భవిష్యత్తు ఉందని కొత్తకొండ లే ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. మెహదీపట్నం జి పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాల 29వ వార్షికోత్సవం సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఫార్మసీరంగంలో రోజురోజుకీ ఎన్నో మార్పులు వస్తున్నాయని, అందుకోసం విద్యార్థులకు మంచి అవకాశాలు వస్తున్నాయని వారు పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ రెడ్డి లాబారేటరీస్ లిమిటెడ్ సీఈఓ క్యాడాట్ అసోసియేట్స్ డాక్టర్ బి. ఎం. రావు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిత్వ వికాస సంబంధ విషయాలపై పరిజ్ఞానం పెంచుకోవాలని రాబోయే కాలంలో ఫార్మసీరంగంలో మరిన్ని ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఈనెల 11 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు విద్యార్థులకు వివిధ క్రీడా మరియు సాంస్కృతిక పోటీలు కూడా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు చదువులో ప్రథములుగా ఉత్తీర్ణులైన వారికి బహుమతులను గోల్డ్ మెడల్స్ ప్రధానం చేశారు క్రీడా సాంస్కృతిక పోటీలను విశేష ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తీవ్ర ప్రమాదకరంగా మారుతున్న ఫ్లెక్సీలు...



**- గాలి దుమారాలతో తెగిపడుతున్న ఫ్లెక్సీలు..**
**- కార్పొరేషన్ ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదాలు**
**- పార్టీలకతీతంగా ఫ్లెక్సీల పై అధికారులు చర్యలు తీసుకోవాలి..**
**-తుంగతుర్తి రవి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ఏప్రిల్ 19 నిజం చెపుతార)పలు రాజకీయ పార్టీలు వారి అధినాయకుల పుట్టినరోజులు,వివిధ పండుగల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ కార్పొరేషన్ పరిధిలో కాలనీలలో,వివిధ చౌరస్తా లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు గత కొద్ది రోజులుగా వీస్తున్న గాలి దుమారాలకు తెగిపోయి ప్రజలకు, తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ చిన్న పిల్లలకు, వాహనదారులకు, ప్రజలకు అత్యంత ప్రమాదకరంగా...ప్రజల పాలిట శాపంగా మారుతున్నాయి. మున్సిపల్ అధికారులు కార్పొరేషన్ ప్రజల భద్రతపై ప్రత్యేక చొరవ తీసుకొని కార్పొరేషన్ పరిధిలో సంవత్సరాల తరబడి వివిధ రాజకీయ పార్టీలు ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలను తొలగించి,ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని మన సంతోషాలు ఇతరులకు ప్రాణ సంకటాలుగా మారకూడదని తుంగతుర్తి రవి కోరుకుంటున్నారు.అదేవిధంగా ఫ్లెక్సీల ఏర్పాట్లపై కఠిన నిబంధనలు అమలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు నియంత్రించాలని మున్సిపల్ కమిషనర్ కు తుంగతుర్తి రవి విజ్ఞప్తి చేస్తున్నారు.




# నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో ఒక కుటుంబం చేసిన అవినీతి

**- దానిని దాచడానికి కోర్టులను, చట్టవ్యవస్థను గౌరవించకపోవడం అత్యంత దురదృష్టకరం**
**- ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 19 ( ఎనిజం చెపుతార ) నేషనల్ హెరాల్డ్ కేసులో చట్టబద్ధ సంస్థ ఈడి కేసులు నమోదు చేస్తే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ఖండిస్తూ జిల్లా బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు పవన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరశన కార్యక్రమంలో పాల్గొన్న సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ కుటుంబం పేరుతో ఎటువంటి తప్పులు చేసిన వాటిపై చర్యలు తీసుకోకూడదు అనే విధంగా రాహుల్ గాంధీ,సోనియా గాంధీ వ్యవహరిస్తున్నారు. కోర్టులకు అతీతులం అనే విధంగా ఉంది వారి వైఖరి,సోనియా గాంధీ రాహుల్ గాంధీ,రాబర్ట్ వాద్రాలపై కేసులు పెట్టాలని,వారిని జైలులో పెట్టాలని బీజేపీ ఎప్పుడూ ప్రయత్నాలు చేయలేదు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్టపరమైన సంస్థలే విచారణ చేస్తున్నాయి.ప్రజలను మోసం చేసి, అక్రమ పద్ధతుల్లో ప్రజల సొమ్మును వాడుకోవడం, కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల కోసం ఖర్చుపెట్టడం వారికి పరిపాటిగా మారింది.తప్పులు బయటపడితే దాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు దేశవ్యాప్తంగా ధర్నాలు చేస్తున్నారు.నేషనల్ హెరాల్డ్ కేసుకు భారతీయ జనతా పార్టీకి ఏమాత్రం సంబంధం లేదు. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదు అనే విషయం ప్రజలకు సుస్పష్టం.రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని ప్రచారం చేస్తూ సామాజిక న్యాయం కోసం మాట్లాడతామని రాహుల్ చెబుతుంటాడు.కానీ రాజ్యాంగారికి వ్యతిరేకంగా వ్యవహరించడమే ఆయన నిజ వాస్తవ స్వరూపం.1938లో నేషనల్ హెరాల్డ్ పత్రికను స్థాపించారు.ఈ పత్రికను అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (అజెయల్) ప్రచురిస్తుంది.2008లో ఆర్థిక సంక్షోభం కారణంగా నేషనల్ హెరాల్డ్ పత్రికను మూసివేశారు.దాంతో అజెల్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.2010లో యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (వై ఐ యల్) అనే కంపెనీ స్థాపించబడింది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్




గాంధీలు చెరో 38 శాతం వాటా కలిగి ఉన్నారు.వాస్తవానికి అజెల్ ఆస్తుల మొత్తం విలువ రూ. 2,000 కోట్లు ఉన్నప్పటికీ, వై ఐ యల్ సంస్థ కేవలం రూ.50 లక్షలతో వాటిని సొంతం చేసుకుంది.ఈ అంశంపై 2012 లో సుబ్రమణ్య స్వామి నేషనల్ హెరాల్డ్ కేసు దాఖలు చేశారు.వై ఐ %ఋశ్రీ% సంస్థ ద్వారా రూ. 2,000 కోట్ల విలువైన అజెల్ ఆస్తులను కేవలం రూ. 50 లక్షలతో బదిలీ చేయడం అవినీతి ఆరోపణలకు దారి తీసింది. 2013 లో సీబీఐ ఈ కేసుపై దర్యాప్తు ప్రారంభించింది. అయితే,అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడితో సీబీఐ దర్యాప్తును అర్ధాంతరంగా నిలిపివేసినా,ఈడీ దర్యాప్తు కొనసాగింది. 2023 నవంబరులో ఈడీ, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (అజెల్) కు చెందిన రూ. 661 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. వై ఐ యల్ సంస్థకు చెందిన రూ. 751.9 కోట్ల విలువైన ఆస్తులను కూడా స్వాధీనం చేసింది. 2025, ఏప్రిల్ 5 న ఈడీ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసింది.ఇందులో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ప్రధాన నిందితులుగా పేర్కొంది. ఈడీ దాఖలు చేసిన చార్జ్‌షీట్ ప్రకారం,కోర్టు విచారణకు ఆదేశించగానే కాంగ్రెస్ పార్టీ కోర్టు ఎదుట వేలాదిమంది కార్యకర్తలతో ధర్నాలు నిర్వహించింది.కోర్టు తీర్పును గౌరవించకుండా వ్యవహరించింది.కోర్టు తీర్పును కూడా అగౌరవపర్చేలా నకిలీ గాంధీ కుటుంబం వ్యవహరించింది.దేశ వ్యాప్తంగా కూడా ధర్నాలు చేపట్టింది.ఏప్రిల్ 25, 2025న ప్రత్యేక కోర్టు విచారణ ప్రారంభించనుంది. అయినా కూడా న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకురావడంలో, కోర్టులను, రాజ్యాంగాన్ని




అగౌరవపర్చడంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ముందున్నారు.వై ఐ యల్ సంస్థ ద్వారా విలువైన అజెల్ ఆస్తులను కేవలం రూ. 50 లక్షలతో సేకరించడం, ఇందుకు ప్రధాన నాయకులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడం సిగ్గుచేటు. ఈడీ ఇప్పటికే విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నది. చార్జ్‌షీట్ దాఖలుతో కేసు వేగంగా కొనసాగుతోంది. అయినప్పటికీ సోనియా, రాహుల్ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.ఈడీ,ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో చార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ చార్జ్‌షీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు శామ్ పిట్రోడా,సుమన్ దూబే వంటి పలువురు నేతల పేర్లు ఉన్నాయి. ఈడీ ఆధారాల ప్రకారం,వై ఐ యల్ సంస్థ 2010 లో అజెల్ సంస్థ యొక్క విలువైన ఆస్తులను కేవలం రూ.50 లక్షలకే సొంతం చేసుకుంది. ఇది పెద్ద స్థాయి మోసం.హర్యానాలో 2010 లో రియల్ ఎస్టేట్ ఒప్పందం కేసులో రాబర్ట్ వాద్రాను (ప్రియాంక గాంధీ భర్త) ప్రశ్నించి,తరువాత చార్జ్‌షీట్ దాఖలు చేశారు. సోనియా గాంధీ కుటుంబం అవినీతిలో కూరుకుపోయి న్యాయ ప్రక్రియను అవహేళన చేస్తూ,కోర్టులను గౌరవించకుండా వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగిన చర్య. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ చట్టాన్ని గౌరవించాలని బిజెపి స్పష్టంగా హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో ఈస్ట్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర నాయకులు రాము యాదవ్ జైపాల్ రెడ్డి నరేందర్ రెడ్డి బాస్కర గౌడ్ సత్యం రాజు రమేష్ నాయడు నరేష్ పెద్ద ఎత్తున నాయకులు యువత పాల్గొన్నారు

## బదిలీ అయిన జిల్లా జడ్జీని సత్కరించిన ప్రాసిక్యూషన్ సభ్యులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (నిజం చెపుతాం):– నిజామాబాద్ జిల్లా జడ్జిగా గత 3 సంవత్సరాల నుండి పని చేసి బదిలీపై పెద్దపల్లి జిల్లాకు వెళుతున్న కుంచాల సునీతను ప్రాసిక్యూషన్ డిపార్ట్మెంట్ సభ్యులు శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించి సత్కరించారు.జిల్లా జడ్జిగా ఎంతో సామరస్యంగా ఎన్నో కేసులలో జీవిత కారాగార శిక్ష విధించి జడ్జిలను, నిందితులను సమన్వయపరిచారని, వీటితో పాటు వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారని కొనియాడారు.

# కూకట్ పల్లి జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజు

**- జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం,**
**- తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత,**
**- అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 19 ( నిజం చెపుతాం ) నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం నిర్వహించిన వడ్డేపల్లి రాజు( రాజేశ్వరరావు ) జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ... ఈరోజు రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు




జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**- రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టండి,**
**- పరమేశ్వర్‌రెడ్డికి సూచించి పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 19 ( నిజం చెపుతార ) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజలకు సేవలంధిస్తున్నట్టుగా గుర్తు చేశారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి శనివారం పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు. నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాలను గురించి పరమేశ్వర్‌రెడ్డి పీసీసీ చీఫ్‌కు వివరించారు. సన్న బియ్యం పథకం అమలు, లబ్ధిదారుల ఇళ్లల్లో బోజనాలు, రాజ్యాంగ పరిరక్షణ ప్రదర్శనలు, తదితర వాటి గురించి చెప్పారు. దీంతో పరమేశ్వర్‌రెడ్డిని ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ అభినందించారు. ఇదే తరహాలో ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా ఈ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్



నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి పాల్గొన్నారు

# బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 19 ( నిజం చెపుతాం )ఉప్పల్ జిల్లా కేంద్రం లో శనివారం ఉదయము10 గంటలకు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది,వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పశ్చమ బెంగాల్ రాష్ట్రంలో హిందువుల పై జరుగుతున్న అమానుష దాడులకు నిరసన గా విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలొ ఉప్పల్ రింగ్ రొడ్డ్ లొ ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా “బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలనీ, హిందువులపై దాడులకు తలబడుతున్న జీహాదీ మూకలను వెంటనే అరెస్టు చెయ్యాలనీ, బెంగాల్ లో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు డిమాండ్ చేశారు,బెంగాల్ హింస విషయమై విశ్వహిందూ పరిషత్ డిమాండ్లతో కూడిన మెమోరాండం ను మేడ్చల్ మల్గాజిగిరి కలెక్టర్ కు అందించడం జరిగింది, ఈ సందర్భంగా ధర్నాలో ముఖ్య అతిధి గా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహ కార్యదర్శి తొట భాను ప్రసాద్ మాట్లాడుతూ, హిందువులపై దాడులు చేస్తున్న జీహాదీలపై కఠిన చర్యలు తీసుకుని, బెంగాల్లో వెంటనే రాష్ట్రపతి పాలన విధిచాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మహంకాలి విభాగ్ సంఘటన కార్యదర్శి నాగమల్ల శ్రీనివాస్,విభాగ్ సహ కార్యదర్శి రాఘవేందర్, జిల్లా అధ్యక్షులు ముక్తా నాగ రమేష్ నాయుడు , జిల్లా కార్యదర్శి టి రమేష్ రెడ్డి , జిల్లా సహ కార్యదర్శి రమేష్, జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ సునిల్ నాయక్ , బజరంగ్దళ్ జిల్లా




సహ సంయెజక్ అరవింద్ , దుర్గవాహిని జిల్లా సంయోజిక శ్రీమతి క్రిష్ణ వేణి , మేడిపల్లి ప్రఖండ అధ్యక్షుడు ప్రభాకర్ బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. విహెచ్పి బజరంగ్దళ్ వారు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతుగా బిజెపి రాష్ట్ర నాయకులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి , మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి, మహేష్ కుమార్, బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర బలవంత చారి , గొనె శ్రీకాంత్, కాటేపల్లి రవీందర్ రెడ్డి ,పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, గొరిగ వెంకటేష్ , తాళపలి శ్రీనివాస్ గౌడ్ , బేండే శ్రీనివాస్ వంజరి,దువ్వాళ రమేష్ మద్దెల పద్మ,నామ అనిత , భాస్కర్ రెడ్డి,ప్రకాష్, సందీప్ యాదవ్, వెంకట్ , వినయ్ , నిశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు .

# బీరప్ప గడ్డ నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన, కార్పొరేటర్ బన్నాల

**- ఆలయ నిర్మాణానికి మాట ఇచ్చా ....**
**నిర్మాణం పూర్తి చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా, కార్పొరేటర్ బన్నాల**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 19 (నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ బొమ్మల బస్తీలో నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపన చేసిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎలక్షన్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారంగా ఆలయ పునర్నిర్మాణ చేపట్టి మాట నిలబెట్టుకుంటా అని అన్నారు , ఆలయాలు నిర్మించే అవకాశం అందరికీ దొరకదని ఇది నాకు పూర్వజన్మ సుకృతం అని పునర్నిర్మాణం లో తమ పూర్తి సహకారం ఉంటదని, ఆలయ నిర్మాణం అన్ని హంగులతో నిర్ణీత సమయం లో పూర్తిచేసి ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యంగా ఉండే విధంగా ఆలయ నిర్మాణం చేపిస్తానని అన్నారు పునర్నిర్మాణ కార్యక్రమంలో అర్చకులు కన్నయ్య పంతులు, ఉప్పల్ గ్రామ పుర ప్రముఖులు బొమ్మల శ్రీరాములు, బొమ్మల సుధాకర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్



నాయకులు కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బింగిశ్రీనివాస్, రామాంజనేయులు, మార్కా శీను, గణేష్,శ్యామ్ బస్తివాసులు జంగయ్య, కృష్ణ , శ్రవణ్,రవి కుమార్ , సురేష్, జగదీష్, బస్తీ మహిళలు నరసమ్మ, హంసమ్మ, జయమ్మ, సమంత, సత్యమ్మ, ఎల్లమ్మ, ఇజ్జ, మొదలగువారు పాల్గొన్నారు.

# ట్వినింగ్ పోగ్రామ్ లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 19(నిజం చెపుతాం)మనూర్ మండల కేంద్ర పరిధిలోని ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాలలో శనివారం రోజు ట్వినింగ్ పోగ్రామ్ అనగా పాఠశాలలో విద్యార్థులకు ఆట పోటీల శిక్షణ వివిధ నైపుణ్యాలకు సంబంధించి శిక్షణ నవోదయ ప్రవేశ పరీక్ష ఖై ప్రత్యేక శిక్షణ లాంటి అనేక కార్యక్రమం లో భాగంగా ఈరోజు ట్వినింగ్ పోగ్రామ్ లో పాల్గొనీ పోస్టర్ నీ ఆవిష్కరించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు బ్రహ్మానందరెడ్డి,ప్రభాకర్ రెడ్డి,విఠల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు,సిద్ధా రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 19(నిజం చెపుతాం)మనూర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం దగ్గర శనివారం రోజు మనూర్ ,నగల్ గిద్ద ఉమ్మడి మండల లో మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు గిట్టుబాటు ధరను అందించి పంటలను కొనుగోలు చేస్తామని జొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర 3371రూపాయలతో కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు రైతుల గురించి గతంలో ఏ ప్రభుత్వం పట్టించుకున్నా పాపన పోలేదని రైతుల కోసం వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా అందిస్తున్నామని అలాగే గ్రామాలలో 70 శాతం వరకు రైతులకు రుణమాఫీ జరిగిందని కావాలని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు కానీ మనమందరం వారి తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని రుణమాఫీని ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని ఈ సందర్భంగా



ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ అధికారులు, సుభాష్ రావు పాటిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీకాంత్ పిఎసిఎస్ చైర్మన్, దిగంబర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, విఠల్ రావు పాటిల్, అనిల్ పాటిల్,మాజీ సర్పంచ్ లు, రాఘవ చారి,సిద్ధా రెడ్డి ఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,అంజి రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్,శ్రీకాంత్,రెడ్డి,మోహన్ రెడ్డి, సంగ రెడ్డి,పండరి, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా లబ్దిదారులకు పండ్ ట్రాన్స్ ఫర్ ఆర్డర్ లను అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగరెడ్డి జిల్ల నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 19(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేద ప్రజలకు వారి సొంతింటి కలను నిజం చేయాలని ఉద్దేశం లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేద ప్రజలకు ఇండ్లను ఇవ్వాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఒక పైలట్ గ్రామంగా తీసుకొని లబ్ధిదారులందరికీ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని దానిలో భాగంగా బేస్ మెంట్ పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఈరోజు పండ్ ట్రాన్స్ ఫర్ ఆర్డర్ లను అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,అధికారులు



తదితరులు పాల్గొన్నారు

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ: కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (నిజం చెపుతాం):– జిల్లాలో లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ సాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్, సంబంధిత మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి గురించి కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం సేకరణ జరుగుతుందని వివరించారు.

# సన్న బియ్యం లబ్దిదారులతో మైనారిటీ కమిషన్ చైర్మన్ భోజనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (నిజం చెపుతాం):– నిజామాబాద్ గౌతంనగర్ సన్న బియ్యం లబ్ధిదారుడైన లింబాద్రి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ శనివారం సన్న బియ్యంతో వండిన అన్నంతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడిని, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతి నియోజకవర్గానికి రూ.కోటి నిధులు: సీతక్క



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (నిజం చెపుతాం):– తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి రూ.కోటి నిధులను కేటాయించిందని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు. శనివారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో మాట్లాడుతూ.. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని ఆదేశించారు.

# బదిలీ అయిన జిల్లా జడ్జీని సత్కరించిన ప్రాసిక్యూషన్ సభ్యులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (నిజం చెపుతాం):– నిజామాబాద్ జిల్లా జడ్జిగా గత 3 సంవత్సరాల నుండి పని చేసి బదిలీపై పెద్దపల్లి జిల్లాకు వెళుతున్న కుంచాల సునీతను ప్రాసిక్యూషన్ డిపార్ట్మెంట్ సభ్యులు శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించి సత్కరించారు.జిల్లా జడ్జిగా ఎంతో సామరస్యంగా ఎన్నో కేసులలో జీవిత కారాగార శిక్ష విధించి జడ్జిలను, నిందితులను సమన్వయపరిచారని, వీటితో పాటు వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారని కొనియాడారు.

# పలువురు ప్రముఖులను కలసిన జడ్పీటీసీ

తలమడుగు ఏప్రిల్ 19( నిజం చెపుతాం ): జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క పిలుపు మేరకు కుంటాల వాటర్ ఫాల్ సందర్శనానికి తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ హోదా లో జిల్లా కు మొట్ట మొదటి సారి విచ్చేసిన పటేల్ రమేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి సత్కరించారు మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి బోథ్ నియోజకవర్గం లోని టూరిజం గురించి చర్చించడం జరిగిందని వారు తెలిపారు. అలాగే శుక్రవారం భూభారతి చట్టం పై రైతులతో అవగాహనా కార్యక్రమనీకి విచ్చేసిన ఉమ్మడి జిల్లా పూర్వపు కలెక్టర్ ప్రస్తుత ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణ రావ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి. వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు లక్ష్మి రాజేశ్వర్ వెంకన్న యాదవ్ సల్ల దేవన్న నారాయణ తదితరులు పాల్గొన్నరు.



# వరి కొనుగోలును వేగవంతం చేయండి

**- రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

నిర్మల్ కలెక్టరేట్ ఏప్రిల్ 19 ( నిజం చెబుతాం ప్రతినిధి యాసంగి పంటల కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్ సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తిచేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్ర ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరిట రైతులకు ఎటువంటి కోతలు పెట్టవద్దని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నందున ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు అధికారులందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష



అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన వివరాలను మంత్రికి కలెక్టర్ తెలియజేశారు. నిర్ణీత సమయానికి జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఇటువంటి ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలును నిర్వహిస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ మంచిర్యాల జిల్లా కుమార్ దీపక్, సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుంటాల జలపాత అభివృద్ధికి 10 కోట్లు నిధులు కేటాయించండి





**- తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మరియూ మంత్రి సీతక్క తో కలసి కుంటాల జలపాతాన్ని సందర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

**- పర్యాటకుల సౌకర్యార్థం రోప్ వే, కార్టిజేస్ నిర్మాణానికి మరియు జలపాతం వద్ద మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేయాలని విన్నవించిన గజేందర్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 19(నిజం చెపుతాం ): జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క పర్యటనలో భాగంగా నేరడిగొండ మండలంలోని కుంటాల జలపాతాన్ని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి జలపాతాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పర్యటక రంగాన్ని పట్టించుకోలేదని, ప్రజా ప్రభుత్వంలో టూరిజం డెవలప్మెంట్ కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారని తెలిపారు చాలా మంది హైదరాబాద్ ,వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు ఇక్కడికి వస్తున్నారని అందువల్ల సరైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అన్ని సానుకూలంగా విన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణలోనే పేరు ఉన్న జలపాతం కుంటాల జలపాతం అని, దాన్ని ఖచ్చితంగా ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తామని, పర్యటకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అడిగిన విధంగా కుంటాల జలపాతం త్వరలోనే అభివృద్ధి చేస్తామని, పర్యటకులకు అన్ని సౌకర్యాలు జలపాతం వద్ద కల్పిస్తామని తెలిపారు అనంతరం తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే పెద్ద జలపాతం కుంటాల జలపాతం అని, ప్రకృతికి విధ్వంసం లేకుండా పర్యటక హబ్ గా కుంటాల జలపాతన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు గెస్ట్ హౌస్ల నిర్మాణం త్వరలోనే చేపడతాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి అభివృద్ధి - సమీక్షా సమావేశంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 19 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి అభివృద్ధి – సమీక్షా సమావేశంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, వెడ్మ బొజ్జు, అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ దండే విఠల్,తో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పరిశీలన తంతుకూ పగ్గాలు

రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం పంపే విషయమై కూడా కోర్టు సకాలంలో సాహసోపేతమైన ఆదేశం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి ఉపయోగించుకునే రాజ్యాంగ సాధనాల్లో ఒకటిగా ఇప్పుడు ఈ ప్రక్రియ ఉంటుంది. గవర్నర్లు బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించడం, తర్వాత కేంద్రం హుకుంల ప్రకారం నడుచుకోవడం దాని చేతుల్లో ఒక పనిముట్టుగా మారింది.కేరళ పోరాటంఈ తీర్పు కేవలం తమిళనాడుకే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఒక విజయం. కేరళ, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్లు తొక్కి పడుతున్నారు. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇదేవిధంగా తొక్కి పట్టిన విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిట్ పిటిషన్ వేసింది. ఏప్రిల్ 8న తమిళనాడు పిటిషన్పై తీర్పు రాగానే కేరళ ప్రభుత్వ న్యాయవాది తమ పిటిషన్ కూడా అదే ధర్మాసనం విచారించాలని కోరారు. అయితే రాష్ట్రపతి ఏ నిర్ణయం తీసుకోకుండా అట్టిపెట్టినందున కేరళ అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆమోదించలేదు. దాన్ని మే 13న విచారణకు నిర్ణయించారు. కేరళ గవర్నర్ ఇదేవిధమైన చర్యలకు పాల్పడ్డారు. కనుక కేరళ పిటిషన్ కూడా ఇదే ధర్మాసనం విచారించి ఉంటే మరింత బాగుండేది.